ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ లో
మీకు నిజం రాసే ధైర్యం ఉందా?
అందుకు
వార్త సంధ్య మీ వేదిక!
రండి — ప్రజల గళంగా,
నిజం కోసం మాతో కలవండి.
ఇప్పుడే రిపోర్టర్ గా చేరండి

RNI TGTEL/25/A5065

# vaartha sandhya వార్త సంధ్య

తెలుగు దిన పత్రిక
నిజం నిర్భయంగా మీ ముందుకు

NO SMOKING ALCOHOL
SAY NO TO DRUGS

Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in సంపుటి : 01 సంచిక : 57 ఆదివారం 08 - 02 - 2026 ఎడిటర్ : సెగ్గెం కిరణ్ కుమార్ పేజీలు : 08 వెల : 6/-
Published From : Rangareddy, Hyderabad e - paper.vaarthasandhya.in VOLUME : 01 Issue : 57 Sunday 08 - 02 - 2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

## కేసీఆర్ మనోడు కాదు

# పరాయి వాడు

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మోదీని చూసి ఓటేస్తే గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే ఆయన్ను అడగలేం కదా?
- గులాబీ బాస్ కేసీఆర్ రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని నిలదీసిన సీఎం రేవంత్ రెడ్డి
- వికారాబాద్‌లో సీఎం పర్యటన
- గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేమని వెల్లడి
- ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు కోసం రూ.38 వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి పూనుకున్నారు
- కేసీఆర్ మనోడు కాదని పరాయి వాడని పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారు
- కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయి



వార్త సంధ్య, హైదరాబాద్, ఫిబ్రవరి 07 : ఓట్లు కావాలి కానీ ప్రజా సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? రేవంత్ రెడ్డి నిలదీశారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ప్రాణహిత-చేవేళ్ల ప్రాజెక్టు కోసం రూ.38 వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి పూనుకున్నారని అన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ నాయకుడని చెప్పుకునే కేసీఆర్, రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని, కేసీఆర్ మనోడు కాదని పరాయి వాడని పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారని, ఏపీ మాజీ మంత్రి రోజా పెట్టిన చేపలు పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారని ఆరోపించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు - మిగతా 2 లో

## టన్నుల కొద్దీ చెత్త, జంతు వ్యర్థాలతో

# మురికికూపంలా మేడారం



- మేడారం మహాజాతర ముగింపుతో భారీగా పేరుకుపోయిన వ్యర్థాలు
- సుమారు 3 వేల టన్నుల చెత్త పోగైనట్లు అధికారుల అంచనా
- శుభ్రం చేసేందుకు రంగంలోకి దిగిన 6 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు
- జంతు వ్యర్థాలు చూసి వాంతులొస్తున్నాయని కార్మికుల ఆవేదన
- వ్యర్థాల్లో 48 శాతం ప్లాస్టిక్, గాజు సీసాలు ఉండటంపై ఆందోళన

వార్త సంధ్య, హైదరాబాద్, ఫిబ్రవరి 07 : ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతర వైభవంగా ముగిసింది. అయితే, కోట్లాదిగా తరలివచ్చిన భక్తులు వెనుదిరిగిన అనంతరం మేడారం పరిసరాలు టన్నుల కొద్దీ చెత్తతో నిండిపోయాయి. ఈ వ్యర్థాలను తొలగించడం ఇప్పుడు అధికార యంత్రాంగానికి, పారిశుద్ధ్య సిబ్బందికి పెను సవాల్‌గా మారింది. మేడారంతో - మిగతా 2 లో




## ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్నిప్రమాదంపై కేటీఆర్ అనుమానాలు

నాంపల్లిలోని ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్నిప్రమాదం
ఓటుకు నోటు కేసు వాయిస్ రికార్డింగులను నాశనం చేసే ప్రయత్నంగా కనిపిస్తోందన్న కేటీఆర్
షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని అంచనా వేస్తున్న అధికారులు

## ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

- కారణం వెల్లడించిన ఫైర్ డీజీ విక్రమ్ సింగ్
- ఫోరెన్సిక్ ల్యాబ్‌లోని సీజ్డ్ ప్రాపర్టీస్ గదిలో అగ్ని ప్రమాదం
- 1980ల నాటి భవనమని వెల్లడించిన ఫైర్ డీజీ విక్రమ్ సింగ్
- చివరి గదిలో స్విచ్ బోర్డు వద్ద షార్ట్ సర్క్యూట్ అయినట్లు వెల్లడి




## మలేషియా రాజధానిలో

# ప్రధాని మోదీకి ఘనస్వాగతం

- స్వయంగా ఎయిర్ పోర్టుకు వచ్చిన ప్రధాని అన్వర్
- రెండ్రోజుల పర్యటన నిమిత్తం మలేషియాకు చేరుకున్న ప్రధాని మోదీ
- విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికిన మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం
- రక్షణ, భద్రత, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యం
- ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై దృష్టి



వార్త సంధ్య, ఢిల్లీ, ఫిబ్రవరి 07 : భారత ప్రధాని నరేంద్ర మోదీ శనివారం నాడు మలేషియాకు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం కౌలాలంపూర్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం స్వయంగా సాదర స్వాగతం పలికారు. ఇరు దేశాల జెండాలు చేతబూనిన చిన్నారులు ప్రధాని మోదీకి అభివాదం చేశారు. ఎయిర్ పోర్టు నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం ఒకే కారులో కౌలాలం పూర్ లోని ఓ కమ్యూనిటీ ప్రోగ్రామ్ కు కలిసి వెళ్లారు. భారత్-మలేషియా మధ్య 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని' మరింత పటిష్టం చేయడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం. ఈ పర్యటన నేపథ్యంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. రక్షణ, భద్రత, ఆర్థిక, ఆవిష్కరణల రంగా ల్లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. "భారత్, మలేషియా మధ్య చారిత్రక సంబంధాలు ఇటీవలి కాలంలో గణనీయమైన పురోగతి సాధించాయి. ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో చర్చల కోసం ఎదురు చూస్తున్నాను," అని ఆయన పేర్కొన్నారు. ఆగస్టు 2024లో ఇరు దేశాల సంబంధాలు 'సమగ్ర వ్యూహాత్మక - మిగతా 2 లో

# కదిలిపోయిన పవన్ కల్యాణ్

- సోషల్ మీడియాలో విద్యార్థుల గోడు
- బురద రోడ్డుపై విద్యార్థుల ఆవేదన.. సోషల్ మీడియాలో వీడియో
- వీడియో చూసి చలించిపోయిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- గజ్జలవారిపల్లికి రూ.86 లక్షలతో తక్షణమే రోడ్డు మంజూరు
- కూటమి ప్రభుత్వంలో ఉదయగిరిలో రూ.55 కోట్ల రోడ్ల పనులు
- ఈ రోడ్డు మంజూరుతో విద్యార్థులు, రైతుల కష్టాలకు తెర



వార్త సంధ్య, అమరావతి, ఫిబ్రవరి 07 : "పవన్ సర్.. రోజూ బురదలో నడుస్తూ స్కూలుకు వెళ్లలేక పోతున్నాం. దయచేసి మా ఊరికి రోడ్డు వేయండి" అంటూ విద్యార్థులు చేసిన విన్నపం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కదిలించింది. సామాజిక మాధ్యమాల్లోని ఒక వీడియోలో విద్యార్థులు పడుతున్న వేదనను చూసి చలించి పోయిన ఆయన, తక్షణమే స్పందించి గంటల వ్యవధిలోనే రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటన నెల్లూరు జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, కొండాపురం మండల పరిధిలోని గజ్జలవా రిపల్లి గ్రామ విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే ఆ దారి బురదమయంగా మారి నరకాన్ని తలపిస్తోంది. - మిగతా 2 లో

## క్వాంటమ్ విప్లవానికి

# మనదే నాయకత్వం

- ఇది చారిత్రక ఘట్టం: సీఎం చంద్రబాబు
- అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ భవనానికి శంకుస్థాపన
- ఇది కేవలం ఏపీకి కాదని, యావత్ భారతదేశ చరిత్రలో ఒక చారిత్రక రోజని సీఎం వ్యాఖ్య
- క్వాంటమ్ విప్లవానికి భారత్ నాయకత్వం వహిస్తుందన్న ధీమా
- హైదరాబాద్‌కు హైటెక్ సిటీలా, దేశానికి క్వాంటమ్ సెంటర్ గేమ్ ఛేంజర్ అవుతుందని ప్రకటన
- ఈ నెల 16న మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అమరావతికి రానున్నట్లు వెల్లడి



వార్త సంధ్య, అమరావతి, ఫిబ్రవరి 07 : "ఇది కేవలం అమరావతికో, ఆంధ్రప్రదేశ్‌కో సంబంధించిన రోజు కాదు. యావత్ భారతదేశ చరిత్రలో ఇదొక చారిత్రక దినం. గతంలో మనం వ్యవసాయ, పారిశ్రామిక విప్లవాలను అందిపుచ్చుకోలేకపోయాం. కానీ, కమ్యూనికేషన్, ఐటీ విప్లవంలో వేగంగా అడుగులు వేశాం. ఇప్పుడు ప్రపంచం ముందున్న క్వాంటమ్ విప్లవంలో మనం అనుసరించడం కాదు, ఏకంగా నాయకత్వం వహించబోతున్నాం. ఆ మహాయజ్ఞానికి అమరావతి నుంచే పునాది వేస్తున్నాం" అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి భవిష్యత్తును, తద్వారా దేశ సాంకేతిక - మిగతా 2 లో

## చంద్రబాబు, జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులే

- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- ఐదేళ్లు నిద్రపోయి ఇప్పుడు వైసీపీ ఉద్యమాలు చేయడమేంటని షర్మిల ప్రశ్న
- సంగమేశ్వరం బదులు ముచ్చుమర్రి వద్ద ప్రాజెక్టు కట్టడంపై అభ్యంతరం
- స్వప్రయోజనాల కోసం సీమ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపణ



వార్త సంధ్య, అమరావతి, ఫిబ్రవరి 07 : ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులేనని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విమర్శించారు. స్వప్రయోజనాల కోసం సీమ ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టి ఇద్దరూ నాటకాలు ఆడారని ఆమె ఆరోపించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో ఇరువురు నేతల వైఖరిని ఆమె తప్పుబట్టారు. వైసీపీ ప్రభుత్వంపై షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. - మిగతా 2 లో

RNI TGTEL/25/A5065
వార్త సంధ్య



# సంపాదకీయం

## సభాపర్వం నిరాశాజనకం

'మీ స్వరాన్ని పెంచకండి... చట్టసభల్లో మెరుగుపరుచుకోవాల్సింది మీ వాదనను మాత్రమే' అన్నారు నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, దక్షిణాఫ్రికా హక్కుల యోధుడు డెస్మండ్ టుటు. దేశంలో చట్టసభల తీరుతెన్నులు చూస్తున్నవారికి ఎప్పుడూ ఖేదమే మిగులుతోంది. చట్టసభల పేరుచెబితే వాగ్యుద్ధాలూ, వాకౌట్లూ గుర్తుకొస్తున్నాయి. ఎప్పటిలాగే పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు కూడా ఆ ధోరణిలోనే సాగుతున్నాయి. ఈసారి పార్లమెంటు లోపలే కాదు, వెలుపల కూడా ఆధిక్యతా ప్రదర్శన కనబడుతోంది. కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు జరగబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కావొచ్చు, అధికార విపక్షాలు ప్రత్యర్థుల్లాకాక శత్రుపక్షాల్లా పోట్లాడుకుంటున్నాయి. చివరకు ఎక్కడివరకూ పోయిందంటే... కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీ పట్ల అవాంఛ నీయ చర్యకు పాల్పడే అవకాశం ఉందంటూ తనకు సమాచారం అందటంతో ఆయన్ను సభకు రావొద్దంటూ తానే సూచించానని స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అదంతా అబద్ధమన్నది కాంగ్రెస్ వాదన. నిజానిజాల సంగతలా ఉంచి లోక్‌సభ స్పీకర్ ప్రధానిని సభకు రావద్దని సూచించటం ఊహకందనిది. ఇలాంటి పరిణామాలు ప్రపంచం దృష్టిలో మన ప్రజాస్వామ్యాన్ని పలచబారుస్తాయి. కాంగ్రెస్ తీరుచూస్తే సభను సాగనివ్వకపోవటమే దాని ఏకైక వ్యూహంగా కనబడు తోంది. దీనిద్వారా ఆ పార్టీ ఎలాంటి సందేశం పంపదల్చుకున్నదోగానీ, కీలకమైన బిల్లులు ఎలాంటి చర్చా లేకుండా మూజువాణి ఓటుతో ఆమోదం పొందుతున్నాయి. పద్దులు గిలెటిన్ అవుతున్నాయి. పాలక పక్షం పని సులభమవుతోంది. సభలో మెజారిటీయే దేన్నయినా నిర్ణయిస్తుంది. విపక్షాలు దాన్ని అడ్డుకోలేవు. కనీసం అర్థవంత మైన చర్చంటూ జరిగితే ఎలాంటి బిల్లులు వస్తున్నాయో, వాటి లోటుపాట్లేమిటో,అందువల్ల కలిగే పరిణామాలేమిటో సామాన్యులు అర్థం చేసుకునే వీలుంటుంది. తమ వ్యూహం సామాన్య పౌరులకు ఆ అవకాశాన్ని నిరాకరిస్తున్నదని కాంగ్రెస్ గ్రహించటం లేదు. యూపీఏ హయాంలో కూడా బీజేపీ ఇదే వ్యూహాన్ని అమలు చేసింది. దాన్నే తాము ప్రయోగించి పైచేయి సాధించాలని చూడటం ద్వారా కాంగ్రెస్ ఆశిస్తున్న ప్రయోజనమేమిటో అర్థంకాదు. తోచింది చేసుకుంటూ పోవటం, జరిగే ఘటనలపై అప్పటికప్పుడు అనాలోచితంగా స్పందించటం తప్ప కాంగ్రెస్‌కు పకడ్బందీ వ్యూహం ఉన్నట్టు కనబడదు. బుధవారం పార్లమెంటు మకరద్వారం వద్ద జరిగిన ఘటనే ఇందుకు తార్కాణం. కేంద్ర మంత్రి రవనీత్‌సింగ్ బిట్టూతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జగడం నివారించదగింది. బిట్టూ అక్కడ ధర్నాకు కూర్చున్న కాంగ్రెస్ ఎంపీలనుద్దేశించి అవహేళనగా వ్యాఖ్యానించి ఉండొచ్చు. కానీ అవి యథాలాపంగా అన్న మాటలు కాదు.ఇరుపక్షాల మధ్యా యుద్ధం సాగుతున్న వేళ వ్యూహాత్మకంగా మాట్లాడినవి. రాహుల్ గాంధీ ఆయన్ను కాస్తా ద్రోహి అంటూ నిందించటం ద్వారా బీజేపీకి పదునైన ఆయుధం ఇచ్చారు. పార్టీ మారటం ద్రోహమైతే, అలాంటివారు కాంగ్రెస్‌లో లేరా? అసలు పార్టీని నమ్ముకుని ఉన్నవారి పట్ల అధినేతలుగా తాము చేసిన, చేస్తున్న ద్రోహం మాటేమిటి? అవసరార్థం పక్క పార్టీలతో కుమ్మక్కవుతూ మొత్తంగా పార్టీలో ఉన్నవారందరికీ చేస్తున్న ద్రోహమెంత? రాహుల్‌గాంధీ ఆలోచించారా? పరిస్థితులు మళ్లీ చక్కబడితే బిట్టూ లాంటివారు తిరిగి కాంగ్రెస్ లోకి రారనీ, రాహుల్ తీసుకోబోరనీ ఎవరైనా చెప్పగలరా?ఎందుకో ఈసారి పార్లమెంటులోనూ, వెలుపలా 'పుస్తక ప్రదర్శన' జరిగింది. చైనా నుంచి ముప్పు ముంచుకొస్తున్నవేళ బాధ్యతంతా రాజకీయ నాయకత్వం అప్పటి ఆర్మీ చీఫ్ జనరల్ నరవణేపై వదిలేసి, చేతులు దులుపుకొన్నదని రాహుల్ ఆరోపించారు. జనరల్ నరవణే పుస్తక సారాంశాన్ని సభలో చెబుతానన్న భయంతోనే తనను అడ్డుకున్నారని అన్నారు. దీనికి పోటీగా బీజేపీ సభ్యులు సభలో పుస్తకాలు ప్రదర్శించారు.ఈ దఫా పుస్తకాల ప్రస్తావన రావటం బాగున్నా, వాటిని ప్రదర్శించటంతో సరిపెట్టక ఇరుపక్షాలవారూ ఎవరికివారు చదువుకోవాలి. అప్పుడు మన చట్టసభల తీరు ఇంత అధ్వాన్నంగా అయితే ఉండదు. కనీసం సభల నిర్వహణకయ్యే వ్యయాన్నయినా దృష్టిలో ఉంచుకుని సమావేశాలను వృథా కానీయరాదని రెండు పక్షాలూ గ్రహించటం అవసరం.

## కదిలిపోయిన పవన్ కల్యాణ్

**మొదటిపేజీ తరువాయి –** తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో, వారు తమ కష్టాలను వివరిస్తూ ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. శుక్రవారం ఈ వీడియో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చింది. విద్యార్థుల ఆవేదనను చూసిన ఆయన వెంటనే నెల్లూరు జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనాలను వెంటనే రూపొందించి, పనులు ప్రారంభించాలని ఆదేశించారు.పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికారులు వెంటనే స్పందించి 1.6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 86 లక్షలతో అంచనాలు సిద్ధం చేసి, పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గజ్జలవారిపల్లి విద్యార్థులకే కాకుండా, పొలాలకు వెళ్లే రైతులకు కూడా ఏళ్లనాటి కష్టాలు తీరనున్నాయి.ఇదిలా ఉండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉదయగిరి నియోజకవర్గంలో ఇప్పటికే 'పల్లెపండగ 1.0, 2.0', సాస్కీ నిధులతో కలిపి సుమారు రూ. 55 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ ప్రాజెక్టుల కింద మొత్తం 641 రోడ్ల నిర్మాణం జరుగుతోంది. వీటికి అదనంగా, తాజాగా విద్యార్థుల అభ్యర్థన మేరకు గజ్జలవారిపల్లి రోడ్డును ప్రత్యేకంగా మంజూరు చేయడం గమనార్హం.

## చంద్రబాబు, జగన్ ఇద్దరూ రాయలసీమ ద్రోహులే

**మొదటిపేజీ తరువాయి –** "గత ఐదేళ్ల పాలనలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అంశంలో నిద్రపోయిన వైసీపీ, ఇప్పుడు ఓటమి తర్వాత ఉద్యమాలు చేయడం సిగ్గుచేటు" అని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఎన్జీటీ వద్ద బలమైన వాదనలు వినిపించకుండా, కేంద్రం నుంచి అనుమతులు తీసుకురాకుండా ఇప్పుడు ఆందోళనలు ఎందుకని ప్రశ్నించారు. "ఐదేళ్లు ప్రధాని మోదీకి దత్తపుత్రుడిగా ఉన్న జగన్‌కు అప్పుడు సీమకు నీళ్లివ్వాలని గుర్తుకురాలేదా?" అని నిలదీశారు. జలయజ్ఞం ప్రాజెక్టులను 6 నెలల్లో పూర్తి చేస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి, సీమ ప్రాజెక్టుల వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆమె విమర్శించారు.మరోవైపు, ముఖ్యమంత్రి చంద్రబాబు సంగమేశ్వరం వద్ద కాకుండా ముచ్చుమర్రి వద్ద ప్రాజెక్టు కడతామని చెప్పడాన్ని కూడా షర్మిల తప్పుబట్టారు. "ఎవరిని మోసం చేయడానికి ఇద్దరూ కలిసి ఈ నాటకాలు ఆడుతున్నారు? మోదీ దగ్గర సాగిలపడి సీమకు అన్యాయం చేస్తారా?" అని ఆమె తీవ్రంగా ప్రశ్నించారు. ఇద్దరు నేతలు తమ వైఖరిని మార్చుకోవాలని, సీమ ప్రయోజనాలను కాపాడాలని ఆమె డిమాండ్ చేశారు.

## మలేషియా రాజధానిలో ప్రధాని మోదీకి ఘనస్వాగతం

**మొదటిపేజీ తరువాయి –** భాగస్వామ్యం' స్థాయికి చేరిన తర్వాత మోదీ మలేషియాలో పర్యటించడం ఇదే తొలిసారి.మలేషియాలో దాదాపు 30 లక్షల మంది ప్రవాస భారతీయులు ఉన్నారని, వారు ఇరు దేశాల మధ్య 'సజీవ వారధి'గా నిలుస్తున్నారని ప్రధాని మోదీ ప్రశంసించారు. తన పర్యటనలో భాగంగా ఆయన ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అలాగే, ప్రవాస భారతీయులతో పాటు పారిశ్రామిక, వాణిజ్య ప్రతినిధులతోనూ సమావేశమవుతారు. ఈ పర్యటనకు అనుబంధంగా 10వ ఇండియా-మలేషియా సీఈవో ఫోరమ్ కూడా జరగనుంది.

## ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం




**మొదటిపేజీ తరువాయి –** నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంపై ఫైర్ డీజీ విక్రమ్ సింగ్ స్పందించారు. ఈ ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌లోని సీజ్డ్ ప్రాపర్టీస్ గదిలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ గది పూర్తిగా దగ్ధమైనట్లు అధికారులు వెల్లడించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ డీజీ విక్రమ్ సింగ్ సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఈ ఫోరెన్సిక్ భవనం చాలా పాతదని, దీనిని 1980లలో నిర్మించారని తెలిపారు. చివరి గదిలో ఉన్న స్విచ్ బోర్డు వద్ద షార్ట్ సర్క్యూట్ అయినట్లు తెలిపారు. అక్కడి నుంచి మంటలు వ్యాపించాయని, సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశాయని అన్నారు. హైదరాబాద్‌లోని అన్ని భవనాలను తనిఖీ చేస్తామని ఆయన తెలిపారు. రెసిడెన్షియల్, కమర్షియల్ కార్యాలయాలను తనిఖీ చేస్తామని అన్నారు. ఎండాకాలం సమీపించిన నేపథ్యంలో అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉందని తెలిపారు.

## టన్నుల కొద్దీ చెత్త, జంతు వ్యర్థాలతో మురికికూపంలా మేడారం





**మొదటిపేజీ తరువాయి –** పాటు కన్నెపల్లి, నార్లాపూర్, కొంగల గట్టు వంటి ప్రాంతాల్లో దాదాపు 3 వేల టన్నుల చెత్త పేరుకుపోయినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా జంతు, కోళ్ల వ్యర్థాలు కుళ్లిపోవడంతో ఆ ప్రాంతమంతా తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. ఈ నేపథ్యంలో సుమారు 6 వేల మంది పారిశుద్ధ్య కార్మికులు యుద్ధప్రాతిపదికన శుభ్రతా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు.అయితే, ఈ పనుల్లో పాల్గొంటున్న కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "రోడ్లు, ప్లాస్టిక్ క్లీనింగ్ అని చెప్పి ఇక్కడికి తీసుకొచ్చారు. కానీ ఇక్కడ జంతువుల తోళ్లు, తలకాయలు, కోళ్ల వ్యర్థాలు గుట్టలుగా పడి ఉన్నాయి. వాటిని చూస్తుంటేనే వాంతులు వస్తున్నాయి. ఇంత గలీజు పని మేమెప్పుడూ చేయలేదు" అని కొందరు కార్మికులు వాపోయారు. అమ్మవార్ల దయతోనే ఈ పని చేస్తున్నాం అని వారు కన్నీటిపర్యంతమయ్యారు. జాతరలో పోగైన వ్యర్థాల్లో దాదాపు 48 శాతం ప్లాస్టిక్, గాజు సీసాల వంటివి ఉండటం ఆందోళన కలిగిస్తోంది. సుమారు 100 టన్నుల ఖాళీ బాటిళ్లలో చాలా వరకు పగిలిపోయి ప్రమాదకరంగా మారాయి. మిగిలిన 52 శాతం బియ్యం, బెల్లం వంటివి భూమిలో కలిసిపోయేవిగా ఉన్నాయి. ప్రస్తుతం ఈ వ్యర్థాలను వేరు చేసి, మేడారం ప్రాంగణాన్ని శుభ్రపరిచే పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

## ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్రిప్రమాదంపై కేటీఆర్ అనుమానాలు



**మొదటిపేజీ తరువాయి –** హైదరాబాద్ నాంపల్లిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్నిప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగులను, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆధారాలు లేకపోవడాన్ని కప్పిపుచ్చేందుకు చేసిన ప్రయత్నంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ స్పందిస్తూ... ల్యాబ్ మొత్తం కాలిపోతోందని, ఏయే ఆధారాలు నాశనం చేశావు అంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రశ్నించారు. ప్రమాదం వివరాల్లోకి వెళితే... ల్యాబ్ లోని తొలి అంతస్తులో ఉన్న కంప్యూటర్ ల్యాబ్ లో తొలుత మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే భవనంలోని ఇతర ప్రాంతాలకు మంటలు వ్యాపించాయి. అగ్నిప్రమాదం కారణంగా ల్యాబ్ లోని కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఐదు ఫైరింజన్లతో అక్కడకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం చోటుచేసుకుందని అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు దెబ్బతిన్నాయా? అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు.

## క్వాంటమ్ విప్లవానికి మనదే నాయకత్వం



**మొదటిపేజీ తరువాయి –** ప్రగతిని నిర్దేశించే 'క్వాంటమ్ వ్యాలీ' భవన నిర్మాణానికి శనివారం కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు తన దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు.ఆనాటి రోజులను గుర్తు చేసుకున్న చంద్రబాబు, "1995లో నేను ముఖ్యమంత్రి అయినప్పుడు బిల్ గేట్స్ ఇంటర్నెట్‌ను ఆవిష్కరించారు. అప్పుడు దాని ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్రాన్ని ఆ దిశగా నడిపించా. మాజీ ప్రధాని వాజ్‌పేయి గారు టెలికమ్యూనికేషన్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, నేను హైటెక్ సిటీని ప్రారంభించడం దేశ ఐటీ రంగంలో గేమ్ ఛేంజర్‌గా నిలిచాయి. ఆనాడు వాజ్‌పేయి గారు హైటెక్ సిటీని ప్రారంభిస్తే, నేడు క్వాంటమ్ వ్యాలీకి ఇక్కడ పునాది పడింది. ఇది దేశానికే మరో గేమ్ ఛేంజర్ అవుతుంది. ఈ చరిత్రలో మనమందరం భాగస్వాములం" అని ఉద్వేగంగా ప్రసంగించారు. తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో ప్రభుత్వం కేటాయించిన 50 ఎకరాల విస్తీర్ణంలో ఈ క్వాంటమ్ వ్యాలీ రూపుదిద్దుకోనుంది. ఇది కేవలం ఒక భవనం కాదు, క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, రక్షణ, ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో పరిశోధనలు, ఆవిష్కరణలకు కేంద్రంగా మారనుంది. వచ్చే 40 ఏళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు సీఎం స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థల ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, "భారతదేశంలోనే తొలి 133 క్యూబిట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతికి తీసుకురావాలి. ఒకటి రెండు నెలల్లో ఒప్పందాలు పూర్తిచేసి, ఈ ఏడాది చివరికల్లా తొలి క్వాంటమ్ కంప్యూటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేయాలి. ఏప్రిల్ 14 నాటికి మరో రెండు క్వాంటమ్ సెంటర్లను కూడా ప్రారంభిస్తాం" అని లక్ష్యాలను నిర్దేశించారు. 2030 నాటికి రాష్ట్రంలో 2.5 లక్షల మంది క్వాంటమ్ నిపుణులను తయారు చేయాలనే బృహత్ ప్రణాళికను ఆయన వివరించారు. అమరావతిని ప్రపంచ పటంలో నిలపాలన్న తన సంకల్పానికి బలం చేకూరుస్తూ, మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఈ నెల 16న అమరావతికి రానున్నట్లు చంద్రబాబు ప్రకటించడం సభలో హర్షాతిరేకాలు రేపింది. దేశంలోని ఐటీ నిపుణుల్లో 35 శాతం మంది తెలుగువారేనని గుర్తు చేస్తూ, వారి ప్రతిభను రాష్ట్ర భవిష్యత్తు కోసం వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, మంత్రులు నారాయణ, కందుల దుర్గేశ్, ఐఐటీ, టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థల ఉన్నతాధికారులు, విద్యావేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన, ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ సాంకేతిక హబ్‌గా మార్చే ప్రయాణంలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

## కేసీఆర్ మనోడు కాదు పరాయి వాడు



**మొదటిపేజీ తరువాయి –** ప్రణాళికలు పూర్తి చేస్తామని, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యిందని, కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయని ఎద్దేవా చేశారు. రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టి ప్రజాధనం వృథా చేశారని, గోదావరి జలాల ముసుగులో వేల కోట్లు కొల్లగొట్టి ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని విమర్శించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవేళ్లను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు."తెలంగాణ ఉద్యమనాయకుడని చెప్పుకునే కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారు. కేసీఆర్ మనోడు కాదు. పరాయి వాడు. పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారు. రోజమ్మ చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందుకు ప్రణాళికలు పూర్తి చేస్తాం. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యింది. కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్లను సస్యశ్యామలం చేస్తాం.

**మోదీని చూసి ఓటేస్తే? :** అప్పులున్నా ఎన్నో సంక్షేమ పథకాలు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పాలకులు చేసిన తప్పులను సరిచేస్తూ పాలన కొనసాగిస్తున్నామని, రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, బీజేపీ ప్రయత్నించలేదని, ప్రధాని మోదీని చూసి ఓటేయాలని బీజేపీ నేతలు అడుగుతున్నారని, పెళ్లి పెద్దను చూసి పిల్లను ఇస్తే పిల్లగాడు పనికి రాకపోతే ఏం చేయాలని ఎద్దేవా చేశారు. మోదీని చూసి ఓటేస్తే, గల్లీ బీజేపీ నేతలు పనిచేయకపోతే, మోదీని అడగలేము కదా అని ప్రశ్నించారు.

**ఆ 2 పార్టీల మధ్య చీకటి ఒప్పందం :** బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారని, కాంగ్రెస్‌తో పోరాడటం మా వల్ల కాదని, బీజేపీతో బీఆర్ఎస్ కలిసిపోయిందని, కాంగ్రెస్‌ను ఓడించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని విమర్శించారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్ నేతలు అడగకుండానే ఓటేసేవారని అన్నారు. సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, బీజేపీ నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదని హితవు పలికారు.

**కృష్ణానదిలో తేలేవాళ్లు :** కేసీఆర్ దళితులను మోసం చేస్తే దళితుడైన గడ్డం ప్రసాద్ ప్రస్తుతం స్పీకర్‌గా ఉన్నారని, దళిత వ్యక్తిని సీఎం చేస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశారని సీఎం తెలిపారు. తాండూర్‌కు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఇస్తామని, పరిగి, వికారాబాద్ మున్సిపాల్టీలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. మూసీని ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. మూసీ సమీపంలోని ఇళ్లలో బీజేపీ నేతలు ఒకరోజు నిద్రపోయారని, వరదలు వచ్చినప్పుడు మూసీ సమీపంలోని ఇళ్లకు వెళ్లాలని బీజేపీ నేతలను కోరానని, వరదలు వచ్చినప్పుడు బీజేపీ నేతలు వెళ్లి ఉంటే మూసీలో కొట్టుకుపోయి కృష్ణానదిలో తేలేవాళ్లని అన్నారు. 70 వేల ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు చేపట్టి నిరుద్యోగ సమస్యను తొలగించామని పేర్కొన్నారు.

**ఎవరెవరు అడ్డొస్తారో చూద్దాం :** కేసీఆర్, అతని బంధువులందరికీ పదవులు ఉండాలి కాని నిరుద్యోగ పిల్లలకు ఉద్యోగాలు వద్దా అని ప్రశ్నించారు. రాసిపెట్టుకో కేసీఆర్, కిషన్‌రావు ఇంకోసారి కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని, ఇప్పటి నుంచి 8 ఏళ్ల వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, కాంగ్రెస్ హయాంలో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతామని సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఏం కుట్రలు చేస్తారో చేయండని, ఎవరెవరు అడ్డొస్తారో చూద్దామని అన్నారు.

## 60 సీట్లున్న బస్సులో 100 మంది ఎక్కితే గొడవలు కావా?

**జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు**

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్న జగ్గారెడ్డి**

**ఉచిత బస్సు పథకంపై ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం**

**ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ప్రభుత్వం హామీలను నెరవేరుస్తోందని వ్యాఖ్య**




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. అయితే ఉచిత బస్సు పథకంతో మహిళలు ఘర్షణలకు దిగుతున్నారంటూ ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. 60 సీట్లు ఉన్న బస్సులో 100 మంది ఎక్కితే గొడవలు కావా అని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేయడం సరికాదని అన్నారు.బియ్యం తక్కువ ఉన్నా తినేవాళ్లు ఎక్కువగా ఉన్న చందంగా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితి ఉందని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ తమ ప్రభుత్వం క్రమంగా అన్ని హామీలను నెరవేరుస్తోందని అన్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ కౌన్సిలర్లను గెలిపిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఒక్కో వార్డుకు రూ.8 కోట్లు మంజూరు చేయిస్తానని జగ్గారెడ్డి అన్నారు. సంగారెడ్డిలో అన్ని వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే రూ.300 కోట్లు తీసుకువస్తానని అన్నారు. 2013లో 5,500 మందికి ఇంటి స్థలాలు ఇచ్చానని గుర్తు చేశారు. గత పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉందని, ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలో ఉన్నందున కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటి స్థలాలు ఇప్పిస్తానని స్పష్టం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తన భార్య ఎమ్మెల్యేగా పోటీ చేస్తుందని ప్రకటించారు. తాను కాంగ్రెస్ పార్టీ కోసం తెలంగాణ మొత్తం తిరుగుతానని అన్నారు.

# స్వరాష్ట్రంలో నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుంది

### బ్యాక్‌డోర్‌లో బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ ఆపాలి
### అక్రమ నియామకాలపై ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలి: బీజేపీ ఎంపీ ఆర్. కృష్ణయ్య



**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (వార్త సంధ్య) :** రాష్ట్రంలో బ్యాక్‌డోర్ మార్గంలో బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి జరుగుతున్న ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని బీజేపీ ఎంపీ ఆర్. కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు విద్యానగర్‌లోని తన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారుకాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చిన నిరుద్యోగ యువతనే నేడు అదే ప్రభుత్వం మోసం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్ శాఖల్లో దొడ్డిదారిన ఉద్యోగ నియామకాలకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే సమాచారం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ అక్రమ నియామకాలపై పలువురు నిరుద్యోగులు తనను కలిసి ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు.రాష్ట్రంలో నిరుద్యోగం తీవ్రంగా పెరిగిందని, ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం యువత గ్రామాల నుంచి హైదరాబాద్‌కు వచ్చి వేల రూపాయలు ఖర్చు చేసి శిక్షణలు తీసుకుంటోందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో "రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయి" అనే నమ్మకంతో యువత పోరాడిందని గుర్తు చేశారు. అయితే రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా క్రమపద్ధతిలో ఉద్యోగ నియామకాలు జరగలేదని విమర్శించారు.గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఒకే రోజున రెండు పరీక్షలు పెట్టడం వల్ల అనేక మంది అభ్యర్థులు అవకాశాలు కోల్పోయారని, 'ప్రొవిజన్' పేరిట పరీక్షలు లేకుండానే స్టేట్ లెవల్ పోస్టులు భర్తీ చేశారని ఆరోపించారు. లక్షన్నర జీతం ఉన్న ఉద్యోగాలు కొందరికి దక్కినట్లు సమాచారం ఉందన్నారు. నిర్మల్ జిల్లాలో 44 పోస్టులను రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు అమ్ముకున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని గుర్తు చేశారు.బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించితే న్యాయం జరుగుతుందనే ఆశతో యువత కాంగ్రెస్‌కు ఓటేసిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికీ జాబ్ క్యాలెండర్ ప్రకటించలేదని విమర్శించారు. ఏ నెలలో ఏ ఉద్యోగ నోటిఫికేషన్ వస్తుందన్న స్పష్టత కూడా లేకుండా పోయిందన్నారు.ప్రస్తుతం ట్రాన్స్‌కో, జెన్‌కో, ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ పోస్టుల భర్తీ జరుగుతోందని, ఇవన్నీ ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టులేనని తెలిపారు. గతంలో భర్తీ చేయని పోస్టులను ఇప్పుడు దొడ్డిదారిన అమ్ముకునే ప్రయత్నాలు జరుగుతున్నాయనే భయం యువతలో నెలకొందన్నారు. నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, నిర్మల్ సహా పలు జిల్లాల నుంచి నిరుద్యోగులు తనను కలిసి ఆవేదన వ్యక్తం చేశారని చెప్పారు. గతంలో పోస్టుల అమ్మకాలపై ఆరోపణలు రుజువైనా, అప్పటి బీఆర్‌ఎస్ నేతలే ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి విచారణలకు అడ్డుపడుతున్నారని ఆరోపించారు.ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి అధికారులకు కఠిన హెచ్చరికలు జారీ చేయాలని, జిల్లా కలెక్టర్లు పూర్తిగా మెరిట్ ఆధారంగానే ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. డబ్బులు ఇచ్చి ఉద్యోగాలు పొందే వారిపైనా, అడ్డదారుల్లో ఉద్యోగాలు సాధించిన వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.మెరిట్‌తో ఉద్యోగాల కోసం పోరాడుతున్న నిరుద్యోగులకు తాము అండగా ఉంటామని స్పష్టం చేసిన ఆర్. కృష్ణయ్య, ఈ మొత్తం వ్యవహారంపై ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీసీ నాయకులు రామకృష్ణ, నిరుద్యోగ జాక్ చైర్మన్ నీలం వెంకటేష్, బీసీ సంఘం అధ్యక్షులు రాజేందర్, బీసీ విద్యార్థి విభాగం కన్వీనర్ శివకుమార్, బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు జి. అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ విద్యా మాఫియాకు పోలీసుల మద్దతా?

### ఫిట్జీ ప్రచారంలో పాల్గొన్న పోలీస్ అధికారిపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ డిమాండ్
### అడిషనల్ డీజీపీ కి ఫిర్యాదు






**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (వార్త సంధ్య) :** ఫిట్జీ కార్పొరేట్ విద్యాసంస్థకు ప్రచారం నిర్వహించిన పోలీస్ అధికారి అశోక్ పవార్‌పై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి బృందం డీజీపీ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మహేష్ భగవత్‌కు ఫిర్యాదు చేసింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ, పోలీస్ శాఖ ఒక గౌరవప్రదమైన వ్యవస్థ అని, అలాంటి వ్యవస్థను ప్రైవేట్ వ్యాపారాలకు వేదికగా మార్చడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వ హోదాలో ఉన్న పోలీస్ అధికారులు కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రచారం చేయడం పూర్తిగా చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో పోలీస్ అధికారులు ముందుండి ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలకు ప్రచారం చేస్తూ తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్న ఘటనలు చోటుచేసుకోవడం దారుణమని తెలిపారు. ఈ చర్యలు ప్రజాస్వామ్య విలువలకు, రాజ్యాంగ హక్కులకు విరుద్ధమని అన్నారు. ప్రజల రక్షణ కోసం ఉన్న పోలీస్ వ్యవస్థను ప్రైవేట్ విద్యా మాఫియాకు సేవలందించే యంత్రాంగంగా మార్చే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు.ఈ ఘటన ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనా నియమావళికి విరుద్ధమని, భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 166 (ప్రభుత్వ ఉద్యోగి చట్టవిరుద్ధంగా ప్రవర్తించడం), సెక్షన్ 168 (ప్రైవేట్ వ్యాపారాలకు ప్రభుత్వ హోదా ఉపయోగించడం) కింద శిక్షార్హమైన నేరాలుగా పరిగణించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అలాగే విద్యా హక్కు చట్టం 2009లోని సెక్షన్ 13 ప్రకారం విద్యను వ్యాపారంగా మార్చే ఒత్తిళ్లు, సిఫార్సులు నిషేధించబడ్డాయని గుర్తుచేశారు.పోలీసుల ద్వారా జరిగే ఈ తరహా ప్రచారం ప్రజల్లో భయాన్ని సృష్టించి, కార్పొరేట్ స్కూళ్లకు అనుకూలంగా వ్యవస్థను మలిచే కుట్రగా భావించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేసి, ప్రైవేట్ విద్యాసంస్థలకు పోలీసుల ద్వారా ప్రచారం చేయడం ప్రజా విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నమని ఏఐవైఎఫ్ అభివర్ణించింది.ఈ ఘటనపై పాఠశాల విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి, సంబంధిత ఫిట్జీ విద్యాసంస్థపై పూర్తి స్థాయి విచారణ జరిపి స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రచారం చేసిన పోలీస్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ఫిట్జీ యాజమాన్యంపై కూడా చట్టపరమైన చర్యలకు ఆదేశించాలని కోరారు.ఈ ఫిర్యాదు కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, రాష్ట్ర సమితి సభ్యుడు కళ్యాణ్ పాల్గొన్నారు.

# వైశ్య కార్పోరేషన్ జిల్లా ఇన్చార్జి కి గుండాల ఆర్య వైశ్య సంఘం సన్మానం



**యాదాద్రి భువనగిరి జిల్లా, ఫిబ్రవరి 07(వార్త సంధ్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలానికి ఆర్య వైశ్య కార్పోరేషన్ జిల్లా ఇన్చార్జి బజ్జూరి రవీందర్ గుప్తా గుండాల మండల పర్యటనకు విచ్చేసారు, ఈ సందర్భంగా గుండాల మండల ఆర్య వైశ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో గుండాల మండల అధ్యక్షుడు నాగరాజు గుప్తా , మరియు సినియర్ నాయకులు, రిటైర్డు హెడ్మాస్టర్ శ్రీరంగం నర్సయ్య గుప్తా మాట్లాడుతూ కార్పోరేషన్ ద్వారా ఆర్య వైశ్యుల అభివృద్ధికి సహకరించాలని కోరారు, అలాగే మండల కేంద్రంలో ఆర్య వైశ్యుల కుల దేవత అయిన వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మ వారి గుడి నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు , ఈ యొక్క విషయమై మండల ఆర్యవైశ్యులు అందరూ కలిసి ఇన్చార్జి రవీందర్ కు వినతి పత్రం అందచేసారు,అనంతరం ఇన్చార్జి రవీందర్ మాట్లాడుతూ కార్పోరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత గారు ఆర్య వైశ్యుల అభ్యున్నతికి ఎల్లపుడు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు ,అదే విధంగా ఆర్య వైశ్యులు రాజకీయాల్లోకి రావాలని , ఐక్యత గా ఉండాలని కోరారు, మండల ఆర్య వైశ్యుల అభ్యర్ధనలను ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత గుప్తా దృష్టికి తీసుకువెళతానని , ఆర్య వైశ్యుల కోసం ఎల్లపుడూ తాను అందుబాటులో ఉంటానని తెలిపారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బజ్జూరి నాగరాజు తో పాటు ,శ్రీరంగం నర్సయ్య గుప్తా, కాచం నగేష్ గుప్తా, శామిషెట్టి శ్రీనివాస్ గుప్తా, సతీష్ గుప్తా, అప్పిశెట్టి రాములు గుప్తా, గజ్జి నాగరాజు గుప్తా, బజ్జూరి కిరణ్ గుప్తా, కొత్త గణేష్ గుప్తా, కొత్త సంతోష్ గుప్తా, దుబ్బ కోటేశ్వర గుప్తా, అమరవాది వెంకన్న గుప్తా, సోమయ్య గుప్తా, లింగమూర్తి గుప్తా, కొత్త రమేష్ గుప్తా, బుక్క కృష్ణమూర్తి గుప్తా, బుక్క శేఖర్ గుప్తా, లింగయ్య గుప్తా, బోనగిరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఎన్నికల కొలువుకు సమయం ఆసన్నం

### లోకల్ బాడీ ఎన్నికలకు మోగనున్న నగారా



**అన్నమయ్య జిల్లా ప్రతినిధి – ఫిబ్రవరి 07 ( వార్త సంధ్య ) :** ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీ ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. మార్చి నెలాఖరులోనే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తును ముమ్మరం చేసింది. ఏప్రిల్‌లో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ముగుస్తుండటంతో, గడువులోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసి కొత్త పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కార్యాచరణను ప్రభుత్వం ఇప్పటికే సిద్ధం చేసింది. ఎన్నికల నిర్వహణలో కీలకమైన ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ దాదాపు పూర్తి కావొచ్చింది. మార్చి 9వ తేదీ నాటికి అన్ని గ్రామ పంచాయతీల వారీగా తుది ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల్సిందిగా ఎన్నికల కమిషన్ ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు , పంచాయతీ రాజ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా వార్డుల వారీగా విభజన చేపట్టి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. పదవీకాలం ముగిసే లోపే ఎన్నికలు ఇచ్చేలా ప్రభుత్వం అడుగులు వేస్తుండటంతో గ్రామాల్లో రాజకీయ వేడి ఒక్కసారిగా పెరిగింది. రిజర్వేషన్ల ఖరారు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అధికారులు తుది నివేదికలను సిద్ధం చేస్తున్నారు. మార్చి చివరి వారంలో పోలింగ్ నిర్వహించి, ఏప్రిల్ మొదటి వారంలోగా ఫలితాలను వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రక్రియ పూర్తయితే పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన లేకుండా కొత్త సర్పంచులు కొలువుదీర నున్నారు.

**పరీక్షల తర్వాతనే..**

రాష్ట్రంలో ఈ ఏడాది ముందుగా ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి కానున్నాయి. మార్చిలో పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. అవి పూర్తయిన వెంటనే పంచాయితీ ఎన్నికల నగారా మోగించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన వార్డు వారి ఫోటో ఓటర్ జాబితాలను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. 2026 జనవరి 1 ని అర్హత తేదీగా తీసుకుని అసెంబ్లీ ఓటరు జాబితాలను ఆధారంగా చేసుకుని ఈ జాబితాలు తయారు చేయాలని ఆదేశించింది. ఇలా తయారు చేసిన ఓటరు జాబితాలను మార్చి 9న అధికారికంగా ప్రచురించబోతున్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణ దృష్ట్యా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. మరోవైపు జనగణన ప్రారంభం కానుంది. అటు తరువాత కుల గణన కూడా చేపట్టనున్నారు. ఈ రెండు రకాల ప్రక్రియతో పంచాయితీ ఎన్నికలు ఇప్పట్లో అసాధ్యమని ప్రచారం నడిచింది. కానీ దానిని తెరదించుతూ ఇప్పుడు రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయితీ ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమైంది.

# ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బారు

### ప్రజాసమస్యల సత్వర పరిష్కారమే ప్రజాదర్బారు లక్ష్యం
### ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా సమస్యల పరిష్కారం



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 07, వార్త సంధ్య :** విజయవాడ, పశ్చిమ నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాల మేరకు శనివారం 53వ డివిజన్ గణపతి రావు రోడ్డులో గల తన క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి టిడిపి నాయకులు ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజాదర్బార్ కు అధిక సంఖ్యలో ప్రజలు తమ సమస్యలపై అర్జీలతో తరలిరావటం జరిగింది. టిడిపి నాయకులు ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు అందించారు. అధికారులు కొన్ని అర్జీలను అక్కడిక్కడే పరిష్కరించారు. ఈ ప్రజా దర్బార్ లో రేషన్ కార్డ్ మ్యాపింగ్, కొత్త రేషన్ కార్డ్, టిడ్కో ఇళ్లు, ఇంటి స్థలాలు, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్లు, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సమస్యలు, సీనియర్ సిటిజన్ సమస్యలపై ప్రజలు ఎక్కువగా అర్జీలు పెట్టుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకూడదనే ఉద్దేశ్యంతో ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గంలో ప్రతివారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు తెలిపారు.ప్రజల ఆకాంక్షలను, నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్.డి ఫతావుల్లా, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుకాశి కిరణ్, టిడిపి తెలుగు రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, జిల్లా పార్టీ కార్యదర్శి పిల్లా శ్రీను, డివిజన్ అధ్యక్షులు జావిద్, విజయలక్ష్మీ, ఈగల సాంబ,అమర గోపాల కృష్ణ, నాగోతి రామారావు, పి.లోకేష్, డివిజన్ కార్యదర్శులు గోలి శ్రీనివాసరావు, కె.వరలక్ష్మీ, కనకదుర్గ గుడి పాలకమండలి సభ్యులు సకాశి సరిత, శనిశ్వర ఆలయ చైర్మన్ గణపా రాము, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు షేక్ నసీమా, పశ్చిమ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షురాలు పైడిమత సుభాషిణీ, పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ అన్సర్, బిసి సెల్ ప్రధానకార్యదర్శి తమ్మిన శేఖర్, ఐటిడిపి ప్రధాన కార్యదర్శి భోగవల్లి రమేష్, తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి పితాని పద్మ, ఐ.టి.డి.పి నాయకురాలు స్రవంతి, టిడిపి నాయకులు దుర్గ, మల్లేశ్వరి, భక్తవత్సలం, శ్రీనివాసరావు, భవానీ శంకర్, రాజు, పద్మ, భార్గవి, సుశీల, రోహిణీ, అలి, సుభానీ, గౌస్, బోసు బాబు, కుంచం బాలకృష్ణలతో పాటు ప్రభుత్వ శాఖల నుంచి సివిల్ సప్లయ్స్ ఏ.ఎస్.వో,టిడ్కో జె.వో, సచివాలయ సిబ్బంది, పోలీస్ విభాగ సిబ్బంది, హెల్త్, ఎలక్ట్రిక్, కార్పొరేషన్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం గుంట నక్కల వస్తున్నారు జాగ్రత్త

### సిపిఐ జాతీయ నాయకులు డా. కె. నారాయణ





**భద్రాద్రి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 07 (వార్త సంధ్య) :** ఓట్ల కోసం గుంట నక్కల మాదిరిగా కొన్ని రాజకీయ శక్తులు వస్తున్నాయని సీపీఐ జాతీయ నాయకులు డా. కె. నారాయణ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ఎన్నికలు తల్లిపాలుడబ్బా పాలకు మధ్య పోటీ అని ఆయన అన్నారు. శనివారం కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న సీపీఐ అభ్యర్థుల గెలుపు కోసం ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రామవరం, బర్మా క్యాంపు, ప్యూన్ బస్తి, పాత కొత్తగూడెం డివిజన్లలో జరిగిన రోడ్ షోలు, ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఆత్మగౌరవాన్ని గెలిపించాలిడ అహంకారాన్ని తరిమికొట్టాలి. ప్రజల పక్షాన నిలిచే సీపీఐ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ఓటర్లదే" అని పిలుపునిచ్చారు. కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి సీపీఐ అభ్యర్థులను గెలిపించాలి అని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా తదితర నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ వి సి ధనుంజయరావు



**అమరావతి, తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 7 (వార్త సంధ్య) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని, అమరావతి సచివాలయంలో శనివారం డా వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డా కే .ధనుంజయరావు మర్యాద పూర్వకం గా కలసి పుష్పగుచ్చం అందచేసి శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా మార్చాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, ఉద్యాన విశ్వవిద్యాలయం పని చేయాలని ఆదేశించారు.ప్రతీ నెలా సమీక్షా సమావేశాలకు హాజరై, పురోగతిని తెలియచేయాలని, ఆదేశించారు. ఉపకులపతి వెంట ఉద్యాన విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. ఏం. మాధవి ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో ఉన్నారు.

# శ్రీ కోదండ రాముడు విగ్రహం ప్రతిష్ట కార్యక్రమానికి హాజరుకావాలని వడ్డీకి ఆహ్వాన పత్రిక



**తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 7 ( వార్త సంధ్య ) :** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం దండగర్ర గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం వద్ద శ్రీ కోదండ రాముడు విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి రావాలని తాడేపల్లి గూడెం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు కి ఆహ్వాన పత్రికను అందించిన ఆలయ కమిటీ సభ్యులు . ఈ సందర్భంగా వడ్డీ మాట్లాడుతూ స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరగాలని ఆ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరవుతారని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నూతనంగా నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పదవిని అలంకరించిన వడ్డీకి పుష్పగుచ్చం అందజేసి దుస్సలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ ప్రొటక్షన్ యాక్ట్ తీసుకురావాలి

### గూడెం బార్ అసోసియేషన్ సభ్యులు



**తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 7 ( వార్త సంధ్య ) :** న్యాయవాదులకు అడ్వకేట్ ప్రొటక్షన్ యాక్ట్ తీసుకురావాలని తాడేపల్లిగూడెం బార్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శిరిగినేడి విజయకృష్ణ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ప్రాంతానికి చెందిన అడ్వకేట్ స్వప్న ఆస్తి తగాదాల విషయంలో సొంత సోదరుడి చేతిలోనే హత్య కు గురవడం బాధాకరమని నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా విజయ్ కృష్ణ బార్ అసోసియేషన్ సభ్యులు మహిళ న్యాయవాదులు మాట్లాడుతూ ప్రజలకు న్యాయం చేసే ఎంతో గౌరవప్రదమైన వృత్తిలో కొనసాగుతున్నామని అయితే ఇదే క్రమంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని ఇటువంటి హేయమైన చర్యలు జరగకుండా అడ్వకేట్ ప్రొటక్షన్ యాక్ట్ తీసుకురావాలని వారు కోరారు సమాజంలో వ్యక్తికి వ్యక్తికి మధ్య కక్షపూరితమైన చర్యలు సరైనవి కావని అన్నారు ఈ సందర్భంగా స్వప్న ఆత్మకు శాంతి చేకూరాలని ఐదు నిమిషాలు మౌనం వహించారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పెదగాడి భూపాల్, పి వేణుగోపాల్ చౌదరి, ఎం జగదీష్, ఎం సత్యవాణి, ఇందిరా, వి.తేజ, సౌదామని, ఝాన్సీ, ఎం వెంకటరత్నం, . కోటేష్, ఎం సత్యనారాయణ మద్ద శ్రీనుబాబు,ఈ. పరుత్,డి వీరస్వామి, శేఖర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# బల్లెం బిక్షం కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన బిఆర్ఎస్ నాయకులు



**టేకులపల్లి ప్రతినిధి ,ఫిబ్రవరి 07 (వార్త సంధ్య) :** సులానగర్ గ్రామపంచాయతీ చెందిన వ్యక్తి బల్లెం బిక్షం ప్రైవేట్ ఉపాధ్యాయుడు, మరియు సులానగర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పనిచేశారు. వారు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబానికి అండగా మేమున్నామంటూ, టేకులపల్లి మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, బల్లెం బిక్షం కుటుంబానికి ఆర్థిక సహాయంగా 28,000 రూపాయలు అందించారు.సులానగర్ గ్రామ సర్పంచ్ గుగులోతు లక్ష్మనాయక్ రూ,10,000, టేకులపల్లి మండల బిఆర్ఎస్ సర్పంచులు 10,000, మరియు సులానగర్ గ్రామానికి చెందిన కేలోతు రాంకుమార్, సరిలాల్ కలసి రూ,8,000, ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ రెండు క్వింటాల బియ్యాన్ని, బాధ్యత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ, పార్టీ కొరకు కష్టపడిన ప్రతి కార్యకర్త వెనుకల బిఆర్ఎస్ పార్టీ హస్తము ఉంటుందని వారు తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యులు ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్, సులానగర్ సర్పంచ్ గూగులోత్ లక్ష్మా నాయక్, బద్దు తండా సర్పంచ్ బానోతు నరేష్, చుక్కలబోడు సర్పంచ్ బానోతు రామ నాయక్, మాజీ ఉపసర్పంచ్ ఉండేటి బసవయ్య, మాజీ ఎంపీటీసీ బాలకృష్ణ, కుమ్మరి కిరణ్, మూడు కిరణ్, కొట్టే సురేష్, మాలప్రోలు జయరాజ్, కుమ్మరి చౌదరి,మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సబితా రెడ్డి రాకతో బిఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహం

### శంకర్ పల్లి మున్సిపల్ లో బి ఆర్ ఎస్ జెండా ఎగురేస్తాం సబితా రెడ్డి



**చేవెళ్ల, ఫిబ్రవరి 7, ( వార్త సంధ్య ) :** శనివారం శంకర్ పల్లి మున్సిపల్ లో ఉదయం నుంచి రాత్రి పడి వరకు మున్సిపల్ పరిధిలో అన్ని వార్డ్ లలో మాజీ మంత్రి సబితా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు దింతో బి ఆర్ ఎస్ శ్రేణుల్లో ఉత్సహం నిండింది, ఈసందర్భంగా మాజీ మంత్రి సబితా రెడ్డి మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం రెండు ఏళ్లలో చేసింది ఏమి లేదని అన్నారు ఎన్నికలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యారు అని అన్నారు,రైతులకు రైతు ఇప్పటికి మూడు సార్లు వేయలేదని అలాగే పింఛన్ 2 వేల నుండి 4 వేలు, మహిళా లకు 2500 వందలు, విదర్థులకు స్కూటీ లు ఎవరికీ ఇచ్చారో చెప్పాలన్నారు, అందుకే తెలంగాణ ప్రజలు మళ్ళీ కెసిఆర్ రావాలని కోరుకుంటూన్నారు అని అన్నారు, ఇప్పుడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు, శంకర్పల్లి మున్సిపల్ లో అత్యధిక స్థానాలను బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి శంకరపల్లి మున్సిపల్ మీద బి ఆర్ ఎస్ జెండా ఎగురావేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి కార్పొరేటర్ సాయిబాబా,మాజీ ఎంపీపీ డి గోవర్ధన్ రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థులు గండి చర్ల గోవర్ధన్ రెడ్డి,బద్దం శశిధర్ రెడ్డి, పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి, బి సంధ్యారాణి శ్రీధర్, స్వర్ణలత శ్రీనివాస్ గౌడ్, మహేందర్ రెడ్డి, శ్రీనాథ్ గౌడ్, లావణ్య మహేష్, బాలురు కృష్ణ, నందు, ప్రశాంత్ మండలంలోని బి ఆర్ ఎస్ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడపగడపకు సిపిఐ జిల్లా నేత సాబీర్ పాషా

### ఇంటింటి ప్రచారంలో ముందంజ



**కొత్తగూడెం కార్పొరేషన్, ఫిబ్రవరి 07(వార్త సంధ్య) :** కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా సిపిఐ నేత ఎస్కే సాబీర పాషా 29వ డివిజన్ అభ్యర్థి మాచర్ల శ్రీనివాస్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లను ఆప్యాయంగా వలకరిస్తూ ముందుకు సాగగా, ఆయనకు పలు చోట్ల ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా పాషా మాటా్లడుతూ 29వ డివిజన్లో కార్పోరేషన్ వ్యాప్తంగా సిపిఐకి మంచి ఆదరణ లభిస్తోందని, అనుకూల పవనాలు వీస్తున్నాయని, దీంతో ప్రత్యర్థుల సిపిఐ అభ్యర్థుల్లో గుబులు మొదలైందన్నారు. నిత్యం ప్రజలతో ఉండే సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా తమతమ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకుంటాయన్నారు. ఎన్నికలు కలుషిత వాతావరణంలో సాగుతున్నాయని, ఓటర్లు మంచిచెడులు ఆలోచించాలని తెలిపారు. ఈ ఎన్నికలు మంచి చెడుల మధ్య సాగుతున్నాయని చెప్పారు. కార్పోరేషన్ పై ఎర్రజెండా ఎగురడం ద్వారా అవినీతి రహిత పాలన అందుతుందని చెప్పారు. ఈ ప్రచారంలో మున్నా లక్ష్మీ కుమారి, నేరెళ్ల రమేష్, బత్తుల నాగరాజు, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

### లోటస్ విద్యాసంస్థల అధినేత బొలిశెట్టి రాజేష్




**తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 7 ( వార్తా సంధ్య ) :** విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తనయుడు లోటస్ విద్యా సంస్థల అధినేత బొలిశెట్టి రాజేష్ తెలిపారు. తాడేపల్లి గూడెం పట్టణంలోని ఆదిత్య స్కూల్ 8వ వార్షికోత్సవాన్ని శనివారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ శృతి రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు నిరంతరం శ్రమించాలని సూచించారు. విద్యార్థులు ఏ రంగంలో రాణించాలన్నా ప్రాథమిక అంశాలతోపాటు కొత్త కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని వివరించారు. తాడేపల్లిగూడెం డీఎస్పీ డి.విశ్వనాథ్, పట్టణ సిఐ బి.రవికుమార్, ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి.మాట్లాడుతూ విద్యార్థులు ఇన్నోవేటివ్ ప్రాజెక్టులను సాధించే దిశగా అడుగులు వేసి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వివరించారు.. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ శృతి రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జిల్లా స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి ఒలింపియాడ్ లో ఆదిత్య స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచి సాధించిన వందకుపైగా పతకాలను ముఖ్య అతిథులు చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. అనంతరం అతిథులను స్కూల్ యాజమాన్యం ఘనంగా సత్కరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోలా వాసుదేవ్, వైస్ ప్రిన్సిపల్ ఎస్.ఎన్.ఎస్.అరుణ, తెదేపా11వ వార్డు ఇంచార్జ్ ఎరుబండి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణ రూపురేఖలు మార్పు



**తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 7 ( వార్త సంధ్య) :** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణ 18 వ వార్డు ముదునూరుపాడు ప్రాంతంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణమంతా స్థానిక తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భేతి రెడ్డి ఉదయ వెంకట భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో పరిశు భ్రంగా రూపురేఖలు మారాయని స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు మొన్నటివరకు పాడుబడి శిధిలావస్థకు చేరిన కమ్యూనిటీ హాలు దాని ప్రాంగణమంతా విపరీతమైన మొక్కలతో పాములకు నిలయంగా అపరిశుభ్ర వాతావరణంలో ఉండేదని అటువంటి ప్రాంగణాన్ని పరిశుభ్రం చేసి దానిని ఆనుకొని ఉన్న మురుగునీటి డ్రైన్ ను సొంత నిధులతో శుభ్రపరిచారని ఆయనను అభినందించారు ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న పనులపై భాస్కర్ రెడ్డిని పలకరించగా ఆయన మాట్లాడుతూ ముదునూరుపాడు వార్డు అభివృద్ధికి నేను కట్టుబడి ఉన్నానని ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన తనకు తెలియజేయాలని కోరారు అదేవిధంగా వార్డులోని రొట్టెల కంపెనీ నుండి బాలానగర్ వెళ్లే రహదారి వర్షం వస్తే బురద మయంగా ఏర్పడుతుందని ఆ రోడ్డును తన సొంత ఖర్చులతో గ్రావెల్ వేసి రోడ్డున నిర్మిస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవుడి పేరుతో రాజకీయాలా..!

### ఇంతలా దిగజారొద్దు.. బొత్స సత్యనారాయణ



**అన్నమయ్య జిల్లా ప్రతినిధి – ఫిబ్రవరి 07 ( వార్త సంధ్య ) :** వివిధ అంశాలపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరైనది కాదని మాజీ మంత్రి, వైసీపీ నేత బొత్స సత్యనారాయణ కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా కమిటీలు, దర్యాప్తుల వ్యవహారంలో స్పష్టత లేకుండా రాజకీయంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి నిజంగా ప్రక్షాళన చేయాలనే ఉద్దేశమే ఉంటే డిప్యూటీ సీఎం, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, పాత పార్టీ అధ్యక్షురాలు లేదా చంద్రబాబు కుమారుడితో కమిటీ ఏర్పాటు చేసి ఫైండింగ్స్ ఇవ్వమని చెప్పాలని చురకలనంటించారు. ఏకసభ్య కమిషన్‌లు ఏర్పాటు చేయడం అవసరమా అని ప్రశ్నించారు. శ్యామల రావును ప్రక్షాళన కోసం నియమించారని ఎన్డీడీబీ, ఎన్డీఆర్ఐ ల్యాబ్ నివేదికలు ఉన్నాయని గుర్తు చేశారు. ఆ తరువాత అదే అంశంపై కోర్టుకు వెళ్లడం ఎందుకని బొత్స ప్రశ్నించారు. సీబీఐ సిట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు అధికారులు కూడా ఉన్నారని, అందరూ కలిసి ఇచ్చిన నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఆ నివేదిక బయటకు వస్తే జంతు కొవ్వు ఉందా లేదా అన్నది ప్రజలకు స్పష్టమవుతుందని అన్నారు. శ్రీవారి లడ్డూను రాజకీయ రంగు రుద్దొద్దని బొత్స సత్యనారాయణ ఘాటు విమర్శలు చేశారు. ప్రతి రోజూ భక్తులు ప్రసాదం తీసుకుంటారని, వారి విశ్వాసాలను దెబ్బతీయకూడదన్నారు. "దేవుడు అన్నీ చూస్తాడు, తప్పు చేస్తే శిక్షిస్తాడు" ఇలాంటి మాటలు ఆపండని బొత్స కోరారు. చట్టం తన పని తాను చేసుకునేలా అవకాశం ఇవ్వాలని బొత్స పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తాను చెప్పిందే నిజం అన్నట్లుగా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, గ్రామాల్లో ఉన్న మహిళలను అడిగినా ప్రభుత్వ పనితీరు గురించి వివరించి చెప్తారని అన్నారు. వైఎస్ జగన్ పర్యటనలకు వస్తే అనేక కేసులు నమోదు చేస్తున్నారని, వాటిని చట్టపరంగా ఎదుర్కొంటామని బొత్స స్పష్టం చేశారు. ఎవరి ముందు తలవంచే పరిస్థితి లేదన్నారు. ప్రణాళికాబద్ధంగా జరుగుతున్న ఈ రాజకీయ సంస్కృతి మంచిది కాదని వ్యాఖ్యానించారు.

### తిరుమల తిరుపతి దేవస్థానంలో కల్తీ అయింది అనేది వాస్తవం

## జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను



**ఎన్టీఆర్ జిల్లా, బ్యూరో ఫిబ్రవరి 07, వార్త సంధ్య :** తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు కల్తీ అయింది అనేది వాస్తవమని. ఎన్ డి బి బి తన నివేదికలో స్పష్టంగా వెల్లడించిందని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు.శనివారం నాడు విజయవాడలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ ,పార్టీ రాష్ట్ర నాయకులు గంజి చిరంజీవి తో కలిసి సామినేని ఉదయభాను మీడియాతో మాట్లాడారు.ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు అపవిత్రం అయిందని తెలిసిన వెంటనే ప్రాయశ్చిత దీక్ష చేపట్టి ప్రముఖ ఆలయాలని సందర్శించి శుద్ధి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తన నివేదికలో స్పష్టంగా జంతువుల అవశేషాల ద్వారా కలిసిన కల్తీ నెయ్యిని టీటీడీకీ విక్రయించారనీ పేర్కొన్నారు.తప్పు చేసి క్షమాపణ అడగకుండా బుకాయించే పరిస్థితికి వైసీపీ పార్టీ దిగజారిందని విమర్శించారు.అసలు డెయిరీ అంటేనే తెలియని వ్యక్తులకు నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ ఏ విధంగా ఇచ్చారో వైసీపీ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీలో అంబటి రాంబాబు, జోగి రమేష్ లాంటి నాయకులను ఉపయోగించుకొని సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు వైసీపీ ప్రయత్నిస్తుందన్నారు. కోట్లాదిమంది హిందువుల మనోభావాన్ని దెబ్బతీసిన పార్టీగా వైసీపీ పార్టీ చరిత్రలో నిలిచిపోయిందన్నారు.రసాయనాల నెయ్యి ద్వారా లడ్డూలు తయారు చేశామని ఢిల్లీలో ఎంపీ వైవీ సుబ్బారెడ్డి స్పష్టంగా మీడియా సమావేశంలో వెల్లడించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు,జనసేన పార్టీ కార్పొరేటర్లు మహాదేవ అప్పాజీ , మరుపిళ్ల రాజేష్ , జనసేన పార్టీ నాయకులు ఎస్ ఎల్ ఎన్ మూర్తి , అత్తులూరి పెదబాబు, మద్దిల రామకృష్ణ , నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

# 60వ డివిజన్ ను దత్తత తీసుకుంటా

### డివిజన్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### ఎన్నికల ప్రచారం లో ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి



**కొత్తగూడెం కార్పొరేషన్, ఫిబ్రవరి 07 (వార్త సంధ్య) :** సీపీఎం పార్టీ బలపరిచిన 60వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాసుల ఉమారాణి చేతి గుర్తు పై ఓటేసి గెలిపిస్తే 60వ డివిజన్ ను స్వయంగా దత్తత తీసుకొని అభివృద్ధి చేసి సమస్యలకు శాశ్వత పరిష్కారం చేస్తానని జిల్లా ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి అన్నారు. ఎంపీ నిధుల ద్వారా రెండు తాగునీటి బోర్లు మంజూరు చేయించి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి 60వ డివిజన్ ప్రజల దాహార్తిని తీర్చుతాను. అర్హులైన ప్రతి ఒక్కరికీ 75 చదరపు గజాల ఇంటి స్థలం కేటాయించడంతో పాటు, 'ఇందిరమ్మ ఇళ్లు' నిర్మించి ఇస్తాము. తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో మాట్లాడి దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఇంటి స్థలాల పట్టాలను త్వరితగతిన లబ్ధిదారులకు అందజేస్తాను. ప్రత్యేక నిధులను కేటాయించి ప్రజలను ఇబ్బంది పెడుతున్న కోతులు మరియు వీధికుక్కల సమస్యకు శాశ్వత పరిష్కారంనికి కృషి చేస్తాను. హస్తంగుర్తుపై పోటీ చేస్తున్న శ్రీమతి కాసుల ఉమారాణి ని గెలిపించడం ద్వారా ఈ అభివృద్ధి పనులు చేయడం సాధ్యపడుతుందని హామీఇచ్చి చేతిగుర్తుకు మీ అమూల్యమైన ఓటువేసి గెలించాలని అభ్యర్థించారు. కాసుల ఉమారాణి వెంకట్ మాట్లాడుతూ గత 25 సం,,లుగా కొత్తగూడెం పట్టణ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల కష్టనష్టాలలో అండగా ఉంటూ, భరోసా కల్పిస్తూ, రాజకీయ ప్రయోజనాలు, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులకు అందిస్తూ ప్రతిఫలం ఆశించకుండా సేవ చేసే కుటుంబానికి, నీతిగా నిజాయితీగా ఉండే మీ మట్టి మనిషి చేతిగుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మీ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి కాసుల ఉమారాణి ని గెలిపించి 60వ డివిజన్ అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఓటర్లను అభ్యర్థించారు.

## భాగ్యనగర్ మహిళా సంఘం సేవలు అభినందనీయం

### సేవా కార్యక్రమాలకు పూర్తి సహకారం:

### ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 7 (వార్త సంధ్య) :** లింగోజిగూడా డివిజన్ పరిధిలోని గ్రీన్ పార్క్ కాలనీ ఆర్చి పక్కన ఉన్న ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో భాగ్యనగర్ మహిళా సంఘం ప్రమాణ స్వీకార కార్యక్రమం మరియు పలువురు మహిళల సామూహిక శ్రీమంతల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా భాగ్యనగర్ మహిళా సంఘం సభ్యులు మాట్లాడుతూ, గతంలో తమ సంఘం ద్వారా పలువురు పేద మహిళలకు ఉచితంగా వివాహాలు నిర్వహించామని, అలాగే అనేక మంది వికలాంగులకు ట్రై సైకిల్స్ అందించడంలో కీలక పాత్ర పోషించామని తెలిపారు. మహిళల సంక్షేమం, సామాజిక సేవే లక్ష్యంగా నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని వివరించారు.అనంతరం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా సంఘాలు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రజలకు మరింతగా సేవ చేసే కార్యక్రమాలు చేపట్టాలని సంఘ సభ్యులను ప్రోత్సహించారు. మహిళా సాధికారత, సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రకాష్, భారస మహిళలు మల్లీశ్వరి రెడ్డి, రంగేశ్వరి, రోజారెడ్డి, శిల్పారెడ్డి పాల్గొన్నారు. అలాగే భాగ్యనగర్ మహిళా సంఘం ఫౌండర్ మరియు అధ్యక్షురాలు ఉప్పల నిర్మల, జనరల్ సెక్రటరీ ప్రశాంతి గుప్తా, కోశాధికారి పావని, ఉపాధ్యక్షురాలు శ్రీవాణి చౌదరి సహా సంఘ కార్యవర్గ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం



**తిరువూరు ఫిబ్రవరి 07 (వార్తసంధ్య) :** తిరువూరు పట్టణంలోని పాత తిరువూరు డిగ్రీ కాలేజ్ సమీపంలో గుట్కా, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని తిరువూరు పోలీసులు నిర్వహించారు. పెరుగుతున్న మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా తల్లిదండ్రులు, విద్యార్థులు, యువతకు మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక నష్టాలను స్పష్టంగా వివరించారు. ముఖ్యంగా డ్రగ్స్ వినియోగం వల్ల జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో చూపించే వీడియోలను తెరపై ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ వీడియోలు చూసిన పలువురు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు మాట్లాడుతూ, మత్తు పదార్థాల బారిన పడితే యువత భవిష్యత్తు అంధకారమవుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారు, ఎలాంటి అలవాట్లకు లోనవుతున్నారు అనే విషయాలను నిరంతరం గమనించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలను కంటికి రెప్పలా కాపాడుకోవడం తల్లిదండ్రుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.సబ్ ఇన్స్పెక్టర్ శాతకర్ణి మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తెలిపారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటేనే ఇలాంటి ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు.మహిళా సబ్ ఇన్స్పెక్టర్ గౌరీశ్వరి మాట్లాడుతూ, ఇళ్ల పరిసరాల్లో గానీ, రోడ్లపై గానీ ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ మత్తు పదార్థాల విక్రయానికి పాల్పడుతున్నట్లు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. "మీరు ఒక్క ఫోన్ చేస్తే మేము వెంటనే స్పందిస్తాం" అంటూ ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో కానిస్టేబుల్ చల్లా రోషయ్యతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలు, పోలీసులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు.

## నూతన సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన - బి.యన్ రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 07 :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీలో నూతన సి.సి రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన మరియు కాలనీలో 32 కెమెరాలు సిసి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మరియు వనస్థలిపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని.. ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చుని.. సీసీ కెమెరాలు మరింత భద్రత, సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పిస్తాయని తెలిపారు. రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపారు మరియు కాలనీలో ఏర్పాటుచేసిన సిసి రోడ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో వనస్థలిపురం ఎస్.ఐ అనిల్ రెడ్డి , గౌతమ్ మరియు కాలనీ అధ్యక్షులు సంజీవరెడ్డి,, కాలనీ మాజీ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, జలంధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి యాదయ్య, కోశాధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఎల్లమ్మ ఆలయ చైర్మన్ శివకుమార్, మాజీ చైర్మన్ రామ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, జయరావు, చంద్రశేఖర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, అశోక్ కుమార్, కృష్ణారెడ్డి మరియు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన సంపూర్ణ యజుర్వేద స్వాహాకార యజ్ఞం

### స్వామివారికి పాదపూజ నిర్వహించిన లోకే మనోహర్, లోకే శరత్ సోదరులు

**మంథని (వార్త సంధ్య) :** స్థానిక శ్రీ శీలేశ్వర సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న సంపూర్ణ యజుర్వేద సహకార యజ్ఞం శనివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ ఆమ్నాయ వర్ధిని సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమం చివరి రోజు పుష్పగిరి పీఠాధిపతి అభినవొద్దండ శంకర భారతి స్వామి మహా పూర్ణాహుతి అవాద్భుత స్నానం శ్రీ అగోగ్ దేశాధిపతి గారిచే స్ఫూర్తి సందేశం జరిగింది. అనంతరం ఆలయ నిర్వహకులు లోకే మనోహర్, లోకే శరత్ సోదరులు స్వామివారికి పాదపూజ నిర్వహించారు. మంత్రపురిలో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తుండడం సంతోషకరమన్నారు. శ్రీ శీలేశ్వర సిద్ధేశ్వర స్వామి దేవాలయాల పునరుద్ధరణకు త్రికరణ శుద్ధితో కృషి చేస్తున్న లోకే మనోహర్ లోకే శరత్ లను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈనెల 2 నుండి 7 వరకు శ్రీ గాయత్రి జప సహిత కృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ కృష్ణ యజుర్వేద సహకార యజ్ఞము ఘనంగా నిర్వహిస్తున్నారు. వేద పండితులు అచలాపురం దుద్దిల్ల మనోహర్ శర్మ, వొజ్జల ఘనంగా ముగిసిన సంపూర్ణ యజుర్వేద స్వాహాకార యజ్ఞం

### స్వామివారికి పాదపూజ నిర్వహించిన లోకే మనోహర్, లోకే శరత్ సోదరులు

స్థానిక శ్రీ శీలేశ్వర సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న సంపూర్ణ యజుర్వేద సహకార యజ్ఞం శనివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ ఆమ్నాయ వర్ధిని సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమం చివరి రోజు పుష్పగిరి పీఠాధిపతి అభినవొద్దండ శంకర భారతి స్వామి మహా పూర్ణాహుతి అవాద్భుత స్నానం శ్రీ అగోగ్ దేశాధిపతి గారిచే స్ఫూర్తి సందేశం జరిగింది. అనంతరం ఆలయ నిర్వహకులు లోకే మనోహర్, లోకే శరత్ సోదరులు స్వామివారికి పాదపూజ నిర్వహించారు. మంత్రపురిలో ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తుండడం సంతోషకరమన్నారు. శ్రీ శీలేశ్వర సిద్ధేశ్వర స్వామి దేవాలయాల పునరుద్ధరణకు త్రికరణ శుద్ధితో కృషి చేస్తున్న లోకే మనోహర్ లోకే శరత్ లను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈనెల 2 నుండి 7 వరకు శ్రీ గాయత్రి జప సహిత కృష్ణ యజుర్వేద క్రమ పారాయణ పూర్వక సంపూర్ణ కృష్ణ యజుర్వేద సహకార యజ్ఞము ఘనంగా నిర్వహిస్తున్నారు. వేద పండితులు అచలాపురం దుద్దిల్ల మనోహర్ శర్మ, వొజ్జల గణేష్ శర్మ ఆధ్వర్యంలోని శ్రీ ఆమ్నాయ వర్ధిని సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వేద పండితుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. గణేష్ శర్మ ఆధ్వర్యంలోని శ్రీ ఆమ్నాయ వర్ధిని సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వేద పండితుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.



# భోజనం కోసం ఆగినప్పుడు బస్సు మిస్ అయ్యారా

### ఈ ఒక్క పని చేస్తే మరో బస్సులో ఫ్రీగా వెళ్లొచ్చు
### బస్సులో టికెట్ డబ్బులు, వస్తువులు మరచిపోతున్నారా
### ఇకపై ఈ నెంబర్‌ను సంప్రదిస్తే నేరుగా మీ ఫోన్ పే, గూగుల్ పేలోకి డబ్బులు
### ఈ హెల్ప్‌లైన్ నెంబర్‌తో సమస్యలకు చెక్



దూర ప్రాంతాలకు ఎక్కువ మంది ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణిస్తుంటారు. ఇందుకు ప్రైవేటు బస్సులు అధిక ఛార్జీలు వసూలు చేయడం ఒక కారణమైతే, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తుందన్న నమ్మకం మరో కారణం. దానికి తోడు ఆర్టీసీ సైతం ప్రయాణికుల కోసం ఎప్పటికప్పుడు వివిధ రకాల సేవలను అందుబాటులోకి తీసుకొస్తుంది. అయితే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించినప్పుడు మనలో చాలా మంది ఎప్పుడో ఒకప్పుడు ఓ సమస్యను ఎదుర్కొనే ఉంటాం. ఏంటా అని ఆలోచిస్తున్నారా? అదేనండీ బస్సు దిగే కంగారులో టికెట్ వెనకాల రాసిన డబ్బులు, లగేజీ వంటివి మర్చిపోవడం.

**అయ్యో - టికెట్ వెనకాల రాసిన డబ్బులు పోయె! :** బస్సులో టికెట్ తీసుకునే సమయంలో సరిపడా చిల్లర ఇవ్వకపోతే మిగతా బ్యాలెన్స్ డబ్బులను కండక్టర్ టికెట్ వెనకాల రాస్తుంటారు. అంటే కొన్నిసార్లు మనం రూ.100, రూ.200, రూ.500 నోటు ఇస్తే, అప్పటికి టికెట్ ఇచ్చి దిగే ముందు బ్యాలెన్స్ తీసుకోమని చెబుతుంటారు. ఆ చిల్లర ఎప్పుడు ఇస్తాడా అని మనం ఆ కండక్టర్‌నే ఓ కంట కనిపెడుతూ ఉంటాం. ఎంత జాగ్రత్తగా ఉంటే మాత్రం ఏం లాభం. మన స్టాప్ రాగానే ఆ కంగారులో చిల్లర తీసుకోకుండానే దిగి పోతుంటాం. తీరా బస్సు వెళ్లిపోయాక జేబులోనో, పర్సులోనో టికెట్ చూసుకుని అయ్యో అనుకుంటాం. ఇక చేసేదేం లేక పోనిలే అని డబ్బులు వదిలేసుకుంటుంటాం. మరి మీకూ ఇలాంటి పరిస్థితి ఎదురైతే ఇకపై ఎలాంటి టెన్షన్ అవసరం లేదు.

**భోజనం కోసం దిగినప్పుడు బస్సు మిస్సైందా? :** ఇలా ఎప్పుడైనా చిల్లర మర్చిపోయినా, వస్తువులు ఏవైనా ఆర్టీసీ బస్సులో వదిలేసినా మీకు ఇచ్చే టికెట్‌పై ఉన్న హెల్ప్ లైన్ నెంబరు 040-69440000కు సమాచారం అందిస్తే తిరిగి మీకు రావాల్సిన డబ్బులు విచారణ చేసి ఫోన్‌పే ద్వారా అందిస్తారు. అలాగే ప్రయాణం చేసేటప్పుడు ఆర్టీసీ బస్సులో విలువైన వస్తువులు, సెల్‌ఫోన్లు, బ్యాగులు మర్చిపోయినా వెంటనే ఈ హెల్ప్‌లైన్ నెంబరు ద్వారా పొందవచ్చు. అంతేకాదు దూర ప్రయాణం చేసేటప్పుడు మార్గమధ్యలో భోజనం కోసం ఆగినప్పుడు బస్సు మిస్ అయితే, ఆ నెంబర్‌కు ఫోన్ చేస్తే చాలు. అదే టికెట్‌పై మరొక బస్సులో తమ గమ్యానికి చేరవేస్తారు. చాలా మంది ఈ విషయం తెలియక నష్టపోతుంటారు. ఇకపై అలాంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. అలాంటి సమస్యలు ఏమైనా ఉంటే హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేస్తే సరిపోతుంది.

**ఇలా ఫిర్యాదు చేస్తే చాలు :** రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడకు ప్రయాణించినా, మన ప్రాంత బస్సుల్లో కండక్టర్ ఈ-టీమ్ ఆధారంగా టికెట్‌ను జారీ చేస్తుంటారు. దానిమీద మనం ప్రయాణించిన తేదీ, టైమ్, ఛార్జీ, బస్సు డిపో వివరాలు, కండక్టర్, డ్రైవర్ సర్వీస్ నంబర్లు తదితర వివరాలు అన్నీ రాసుంటాయి. మీకు కండక్టర్ ఇచ్చిన టికెట్ కింది భాగంలో ఆర్టీసీ హెల్ప్‌లైన్ నంబరు రాసి ఉంటుంది. ఆ నెంబరుకు కాల్ చేసి మనకు కావాల్సిన సేవలు పొందొచ్చు. వారికి సర్వీసు నెంబరు, ప్రయాణించిన తేదీ, సమయం, బస్సు ఛార్జీ, డ్రైవర్, కండక్టర్ సర్వీస్ నెంబర్ తదితర వివరాలు చెప్పాల్సి ఉంటుంది. మనం చెప్పిన వివరాలు అన్నింటిని నిర్ధారణ చేసుకున్నాక అధికారులు సదరు బస్సు సిబ్బందికి సమాచారాన్ని అందిస్తారు. దాని ద్వారా మనకు కావాల్సిన సేవలు పొందొచ్చు. ఈ ప్రాసెస్‌లో మీ వద్ద టికెట్ భద్రంగా ఉంచుకోవడం ముఖ్యం.

# రైలు ప్రయాణం చేస్తున్నారా

### 'హ్యాపీ జర్నీ' అందించే ఈ సేవల గురించి తెలుసా
### ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యమిస్తున్న రైల్వే శాఖ
### సమస్యలపై ఫిర్యాదుల కోసం 139 టోల్‌ఫ్రీ నెంబర్



ప్రయాణికులు తమ పోయిన వస్తువులపై ఫిర్యాదు చేస్తే తిరిగి వారి చెంతకు చేరుస్తున్న అధికారులు

రైళ్లలో ప్రయాణం చేస్తున్నప్పుడు హడావిడిలో కొన్నిసార్లు వస్తువులను పోగొట్టుకుంటుంటాం. వాటిలో సెల్‌ఫోన్, బంగారం, వెండి లాంటి విలువైనవి కూడా ఉండవచ్చు. మరి అలాంటి వాటిని తిరిగి పొందొచ్చనే విషయం మీకు తెలుసా? రైలు ప్రయాణంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ఏ నంబర్‌కు కాల్ చేయాలి? ఎలాంటి సేవలు పొందొచ్చు లాంటి విషయాలు వివరంగా తెలుసుకుందాం.

**ప్రయాణికుల ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ :** రైల్వే శాఖ ప్రయాణికుల భద్రతకు, సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యమిస్తోంది. రైలు ప్రయాణంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు టోల్ ఫ్రీ నంబర్ 139ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ ఫోన్‌కాల్స్‌కు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి నిత్యం ఎన్నో రైళ్లు ప్రయాణిస్తుంటాయి. రైల్వే భోగీలో ప్రయాణిస్తున్న వారిలో ఎవరికైనా అనారోగ్య సమస్య ఎదురైనట్లయితే వైద్య సహాయం అవసరమైనప్పుడు 139 నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చు.

**వస్తువులు జారి పడిపోతే :** రైళ్లల్లో ప్రయాణిస్తున్న సమయంలో సెల్‌ఫోన్, గడియారం, బ్యాగులు, ఇతర వస్తువులు జారి కిందపడితే రైల్వే వారికి ఫిర్యాదు చేయొచ్చు. రైలు ట్రాక్‌ల పక్కనే ఉన్న కరెంట్ పోల్స్‌పై పసుపు రంగులో రాసిన కి.మీ.నంబరును గుర్తించి సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. రైల్వే సిబ్బంది వెంటనే స్పందించి ఏ ట్రైన్, ఏ డివిజన్, ఏయే స్టేషన్ల మధ్య వస్తువును జారవిడుచుకుందీ లాంటివి సంబంధిత అధికారులకు సమాచారాన్ని చేరవేస్తారు.

**రైళ్లలో చోరీ జరిగితే :** ట్రైన్‌లో కిటికీల వద్ద కూర్చొని ప్రయాణిస్తుండటం, నిద్రపోతున్న సమయంలో విలువైన వస్తువులు చోరీకి గురవ్వడం లాంటివి జరిగితే ఆందోళన చెందనక్కర్లేదు. భోగీలో మీ సెల్‌ఫోన్‌లు, ఇతర విలువైన వస్తువులు చోరీకి గురైనా, మీరు రిజర్వేషన్ చేయించుకున్న సీటు, బెర్తులో వేరొకరు కూర్చొని ఇబ్బందులకు గురి చేసినా 139కు ఫిర్యాదు చేయొచ్చు.

**ఈ సమస్యలపైనా ఫిర్యాదు చేయొచ్చు :** మీరు ప్రయాణిస్తున్న రైలు బోగీలోని మరుగుదొడ్లలో నీటి సరఫరా సమస్యలెదురైనా, పంకాలు పని చేయకపోయినా, లైట్లు వెలగకపోయినా ఫిర్యాదు చేయొచ్చు. ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగుతున్నా కూడా అలాంటి వారి గురించి కంప్లైంట్ చేయొచ్చు. రైలులో లగేజీని మర్చిపోయినా కూడా ఫోన్ చేసి వివరాలు చెప్పొచ్చు. రైలు పేరు, బెర్తు నంబరు, ఎన్ని గంటలకు బయల్దేరింది, మరిచిపోయిన వస్తువులకు సంబంధించిన వివరాలు ఇలా అన్నీ ఫోన్ చేసి వివరంగా తెలియజేయాలి. రైల్వే ఆర్పీఎఫ్ (రైల్వే ప్రొటక్షన్ ఫోర్స్), జీఆర్పీ పోలీసుల సహకారంతో తిరిగి సంబంధీకులకు వాటిని రైల్వే సిబ్బంది అందజేస్తారు.

**మహిళలకు రక్షణ :** మహిళలు ఒంటరిగా గానీ, ఫ్యామిలీ మెంబర్లతో గానీ ప్రయాణిస్తున్న సమయంలో వేర్వేరు బెర్తుల్లో ఉన్నప్పుడు ఎవరైనా వేధింపులకు పాల్పడి ఇబ్బందులకు గురిచేసినా, భోగీలో రక్షణ లేదని భావించినా నేరుగా 139 నంబరుకు ఫోన్ చేయొచ్చు. లేదంటే రైల్వేస్టేషన్లలోని రైల్వే పోలీసులకు అయినా ఫిర్యాదు చేయొచ్చు. మహిళా పోలీసు రక్షణ పొందడం గానీ, అవసరమైతే బెర్తును మార్చుకుని సురక్షిత భోగీలో ప్రయాణించే అవకాశాన్ని గానీ పొందేందుకు అవకాశం ఉంటుంది. ఎవరైతే ట్రైన్‌లో ప్రయాణిస్తూ తమకు సమస్య ఎదురైందని 139 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేస్తారో ఆ రైలు ప్రయాణించే మార్గంలోని రైల్వే డివిజన్ ఆఫీస్‌కు ఈ కాల్ వెళ్తుంది. అక్కడ 24 గంటల పాటు అప్రమత్తంగా ఉండే సిబ్బంది ఆ వివరాలను వెనువెంటనే తెలుసుకుని, రైలు ఆ తర్వాత చేరే స్టేషన్‌కు సమాచారాన్ని అందిస్తారు. ఆయా రైల్వేస్టేషన్‌లోని అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి, ఫోన్ కాల్ ద్వారా వచ్చిన ఫిర్యాదు ఆధారంగా అక్కడకు చేరుకుని, వారు ప్రయాణించే బోగీలోకి వెళ్లి ప్రయాణికుడి సమస్యను పరిష్కరిస్తారు.

# నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్ లో అగ్నిప్రమాదంపై డీసీపీ ఏమన్నారంటే..!

### షార్ట్ సర్క్యూట్ వల్లే ప్రమాదం జరిగిందన్న డీసీపీ శిల్పవల్లి
### ఏయే ఫైళ్లు కాలిపోయాయనే దానిపై స్పష్టత రావాలన్న డీసీపీ
### మంటలను తొలుత ఆఫీస్ బోయ్ గమనించాడని వెల్లడి



హైదరాబాద్ నాంపల్లిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించిన సంగతి తెలిసిందే. ఈ అగ్నిప్రమాదంపై సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి స్పందిస్తూ... ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని తెలిపారు. ఉదయం 10 గంటలకు అగ్నిప్రమాదంపై సమాచారం అందిందని చెప్పారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని వెల్లడించారు. భవనం తొలి అంతస్తులో కంప్యూటర్లు ఉంటాయని డీసీపీ తెలిపారు. మంటల్లో ఏయే ఫైళ్లు కాలిపోయాయనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని చెప్పారు. మంటలను ఆఫీస్ బోయ్ తొలుత గమనించాడని... వెంటనే మంటలను ఆర్పే ప్రయత్నం కూడా చేశాడని తెలిపారు. ఈ క్రమంలో అతడు అస్వస్థతకు గురయ్యాడని... వెంటనే 108లో ఆసుపత్రికి తరలించడం జరిగిందని చెప్పారు. ప్రమాదం జరిగిన సమయంలో నలుగురు ఉద్యోగులు లోపల ఉన్నారని... మంటలను గమనించిన వెంటనే వారు సురక్షితంగా బయటపడ్డారని తెలిపారు. డీఎఫ్ఓ శ్రీదాస్ మాట్లాడుతూ... మొదటి అంతస్తులో పలు కేసులకు సంబంధించిన సీజ్ ప్రాపర్టీ విభాగంలో అగ్నిప్రమాదం సంభవించిందని చెప్పారు. విలువైన హార్డ్ డిస్కులు, డాక్యుమెంట్లు మంటల్లో కాలిపోయాయని వెల్లడించారు. విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నామని... అప్పటికే మంటలు వ్యాపించాయని తెలిపారు. రెండో అంతస్తులో కెమికల్ ల్యాబ్ ఉందని... అయితే, మంటలు రెండో అంతస్తుకు వ్యాపించలేదని చెప్పారు. తొలి అంతస్తులో ఉన్న సున్నితమైన ప్లాస్టిక్ వస్తువులు ఆహుతయ్యాయని తెలిపారు. హార్డ్ డిస్కులు పూర్తిగా కాలిపోయాయా? లేదా పాక్షికంగా కాలాయా? అనేది పరిశీలించాల్సి ఉందని చెప్పారు.

## భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ పనులను పరిశీలించిన హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 07 :** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ముదిరాజ్ కాలనీలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని, నాణ్యతను స్వయంగా పరిశీలించి, పనులు వేగవంతంగా మరియు ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాలనీలో ఇప్పటివరకు భూగర్భ డ్రైనేజ్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ కొత్త పైప్ లైన్ ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం తమ బాధ్యత అని, డివిజన్‌లో ప్రతి కాలనీకి అవసరమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజగోపాల్, సూపెర్వైసోర్ బాలు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డిని కలిసిన శక్తి నగర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు



**ఎల్బీనగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 07:** వనస్థలిపురం డివిజన్‌కు చెందిన శక్తి నగర్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి నివాసాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శక్తి నగర్ కాలనీలో ఇప్పటికే మంజూరైన రహదారుల పనులు త్వరగా ప్రారంభించాల్సిన అవసరం, అలాగే శక్తి నగర్ వెల్ఫేర్ సొసైటీ భవన మొదటి అంతస్తు నిర్మాణం మరియు బోర్‌వెల్ ఏర్పాటు అంశాలపై కార్పొరేటర్ తో సవివరంగా చర్చించారు. సమస్యలను శ్రద్ధగా విన్న కార్పొరేటర్ , సంబంధిత అధికారులతో మాట్లాడి మంజూరైన రహదారి పనులు త్వరలో ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని, అలాగే సొసైటీ భవన నిర్మాణం మరియు బోర్‌వెల్ సమస్యలకు కూడా తగిన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాషం అశోక్ గౌడ్,శక్తి నగర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు అజయ్ యాదవ్,జనరల్ సెక్రటరీ ఎం.డి. ఖాదర్, ఖజానాదారు కిష్టయ్య ,మహాలింగం,సలహాదారు నాయిని రాం రెడ్డి,సుభాష్ రెడ్డి, వంగల రాం రెడ్డి, గంజి కృష్ణ, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, యాదగిరి రెడ్డి, యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాహెబ్ నగర్ లోని మహిళా సంక్షేమ సంఘం భవనమును ప్రారంభించిన బి.యన్.రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ఎల్బీనగర్ ప్రతినిధి,వార్త సంధ్య, ఫిబ్రవరి 07 :** బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ లో నిర్మించిన మహిళా సంక్షేమ సంఘం భవనమును ఈ రోజు బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళల కోసం ఈ భవనం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ భవనాలు మహిళలకు గౌరవం, భద్రత, ఆత్మవిశ్వాసం పెంచుతాయని తెలిపారు. అనంతరం సమావేశ సమయంలో కూర్చోవడానికి కుర్చీలు లేక ఇబ్బందికరంగా ఉందని సభ్యులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన కార్పొరేటర్ మహిళలు కూర్చోవడానికి తన సొంత నిధుల్లో నుంచి నూతన కుర్చీలను మహిళా సంక్షేమ సంఘం సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ సంక్షేమ సంఘం సభ్యులు అరుణ,మమత, గాయత్రి, జ్యోతి, పద్మ, అమృత, అర్చన, లావణ్య, విద్యావతి, సంధ్య,సరిత మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

### పోచారం వద్ద వేగంగా దూసుకొచ్చిన కారు
### ఓఆర్ఆర్ రోడ్డు నుంచి సర్వీసు రోడ్డు పైకి ఎగిరిపడిన కారు
### గాయపడిన వారిని ఆసుపత్రికి తరలింపు




సంగారెడ్డి జిల్లాలోని పోచారం వద్ద ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చిన కారు ఓఆర్ఆర్ నుంచి సర్వీసు రోడ్డు పైకి ఎగిరి పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న మౌనిక (36), నవీన్ (30) అక్కడికక్కడే మృతి చెందగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన హరిప్రసాద్, హర్ష, అమృత, సుశ్రుతలను పటాన్‌చెరులోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వీరిలో సుశ్రుత పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. స్థానికుల సమాచారం మేరకు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. బోరంపేటకు చెందిన వీరంతా జూపార్కుకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పటాన్‌చెరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కలబందతో మెరిసే అందం మీ సొంతం ఎలా వాడాలంటే



అలోవెరాలో విటమిన్లు , ఫోలిక్ యాసిడ్, కోలిన్, %బీ1, బీ2, బీ3, బీ6, బీ%12 విటమిన్లు, కాల్షియం, మెగ్నీషియం, జింక్, క్రోమియం, సెలీనియం, సోడియం, ఐరన్, పొటాషియం వంటి దాదాపు 20 రకాల ఖనిజాలు ఉంటాయి. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందుకే ఆయుర్వేదంలో కలబందకు ప్రత్యేక స్థానం ఉంది. ఎన్నో వ్యాధుల నివారణకు దీనిని ఔషధంగా వినియోగిస్తారు. కాబట్టి అలోవెరా జెల్ ప్రయోజనాలు, దానిని ఎలా ఉపయోగించాలో ఇక్కడ తెలుసుకుందాం..అలోవెరా జెల్ ముఖంపై ఫైన్ లైన్స్ సమస్య నుంచి బయటపడటానికి సులభమైన పరిష్కారం. దీన్ని చేతులు, ముఖానికి అప్లై చేయడం వల్ల చర్మంలో కొల్లాజెన్ స్థాయిలు పెరిగి చర్మం మెరుస్తుంది. దీన్ని రోజూ ముఖానికి రాసుకోవడం వల్ల చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది.అలోవెరా శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. అలోవెరా జెల్‌ను ముఖానికి అప్లై చేయడం వల్ల దద్దుర్లు, ముఖం వాపు నుండి ఉపశమనం పొందవచ్చు. దీన్ని ముఖానికి అప్లై చేయడం వల్ల సూర్యకిరణాలు చర్మంపై ప్రభావం చూపవు. బయట ఎక్కువ పని చేసే వారు ఇంటికి వచ్చిన తర్వాత అలోవెరా జెల్‌ని ముఖానికి రాసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

## గుండె జబ్బుల బారిన పడొద్దంటే

# మీ వంటలో ఈ మార్పు తప్పక చేయండి



ఈ మధ్య కాలంలో గుండె జబ్బుల మరణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిలో చాలా మరణాలకు రక్తంలో కొవ్వు పేరుకుపోవడమే ప్రధాన కారణం అవుతోంది. మరి రక్తంలో కొవ్వు పేరుకోకూడదు అంటే మన ఆహారపు అలవాట్లలో చాలా మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా మనం వాడే వంట నూనె విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మన ఆరోగ్యం కచ్చితంగా మనం ఇంట్లో ఏ వంట నూనె ఉపయోగిస్తున్నాం అనే దానిపై ఆధారపడి ఉంటుంది.అదేవిధంగా నూనె రకం ఏదైనా సరే దాన్ని ఎక్కువగా వినియోగించడం కూడా మన గుండె ఆరోగ్యానికి కీడు చేస్తుంది. నూనె ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల సిరల్లో చెడు కొలెస్ట్రాల్ పరిమాణం పెరుగుతుంది. దీనివల్ల ముందుగా అధిక రక్తపోటు వచ్చి ఆ తర్వాత గుండెపోటు, గుండె వైఫల్యం, కరోనరీ ఆర్టరీ డిసీజ్, ట్రిపుల్ వెస్సెల్ డిసీజ్లకు దారి తీస్తుంది. కాబట్టి మనం వంట నూనె రకంపైన మాత్రమేగాకుండా వంటల్లో వినియోగించే నూనె మోతాదు విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి.రక్త నాళాల్లో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని మేలైన వంట నూనెలను మాత్రమే వినియోగించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నూనె విషయంలో వంటలో మార్పు చేయకపోతే అనారోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్లే అవుతుందని హెచ్చరిస్తున్నారు. కొన్ని నూనెలు చెడు కొలెస్ట్రాల్‌కు చెక్ పెడతాయని, వాటిని తీసుకోవడంవల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచిస్తున్నారు. వేరుశెనగ నూనెతో కొలెస్ట్రాల్ పెరుగుతుందని అంటారు. కానీ ఇది అపోహ అని నిపుణులు అంటున్నారు.వేరుశనగ నూనెను ఉపయోగించడం ఆరోగ్యానికి మంచిది. వేరుశనగ నూనెలో విటమిన్ ఇ, ఫైటోస్టెరాల్ అధిక మొత్తంలో ఉంటాయి. అయితే అధిక రక్తపోటు, మధుమేహం లాంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు నెలల తరబడి ఒకే నూనెను కాకుండా.. రెండు నెలలకు ఒకసారి నూనె రకాన్ని మారిస్తే బాగుంటుంది. అదేవిధంగా అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి అవిసె నూనెను వంటల్లో వాడితే శరీరంలో కొలెస్ట్రాల్‌తోపాటు మంట తగ్గుతుంది. అయితే అవిసె నూనెను అధిక ఉష్ణోగ్రత వద్ద మరిగించినా, ఫ్రిజ్‌లో పెట్టి కూల్ చేసినా దాని సహజ లక్షణాన్ని కోల్పోతుంది. కాబట్టి అలాంటి పొరపాటు చేయకూడదు.ఆలివ్ నూనె కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే మన దేశంలో ఆలివ్ నూనె ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. దానిని మధ్యప్రాచ్యం, మధ్యధరా దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి భారత్‌లో ఆలివ్ నూనె ధర చాలా ఎక్కువగా ఉంటుంది. కానీ ఆర్థిక స్తోమతను బట్టి అరుదుగానైనా ఆలివ్ నూనెను వంటలో భాగం చేసుకోవడం ముఖ్యం. దీనిలో విటమిన్ ఎ, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ కె ఉంటాయి. అంతేగాక ఇది యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడుతుంది.

# మళ్లీ మళ్లీ పెరిగే దంతాలు



పాల దంతాలు ఊడిపోయి, వాటి స్థానంలో శాశ్వత దంతాలొస్తాయి. ఈ రెండో దంతాలు ఊడిపోతే కట్టుడు దంతాలు మినహా మరే మార్గమూ ఉండదు. కానీ తాజాగా జపాన్ శాస్త్రవేత్తలు మూడోసారి దంతాలు పెరిగే ఒక ఔషధాన్ని సృష్టించే ప్రయత్నంలో ఉన్నారు. ఆసక్తికరమైన ఈ అంశం గురించి తెలుసుకుందాం!రెండోసారి ఊడిపోయిన శాశ్వత దంతాల స్థానంలో, చిగుళ్ల నుంచి మూడో దంతాల సెట్ పెరగడం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించండి. కిటానో ఆస్పత్రి మెడికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన డాక్టర్ కట్సు టకహాషి నాయకత్వంలోని పరిశోధకుల బృందం, దంతాల పెరుగుదలకు అవరోధంగా మారుతున్న యుఎస్ఎజి-1 అనే జన్యు ప్రొటీన్‌ను అడ్డుకునే ఔషధాన్ని అభివృద్ధి చేసింది. ఎలుకల మీద చేపట్టిన ప్రయోగాల్లో, ఈ ప్రొటీన్‌ను అణచివేయడం ద్వారా, కొత్త దంతాల పెరుగుదల విజయవంతంగా ఊపందుకోవడాన్ని పరిశోధకులు కనిపెట్టారు. 2013 నాటికి ఈ చికిత్సను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, మనుషుల మీద కూడా ఈ ప్రయోగాలను చేపట్టడానికి పరిశోధకులు సిద్ధపడుతున్నారు. ఈ ప్రయోగం విజయవంతమైతే, ఎన్నో కోట్ల మందికి మూడవ దంతాల సెట్ ప్రయోజనం దక్కుతుంది. దశాబ్దాల పునరుత్పాదక పరిశోధన ఆధారంగా నిర్మితమైన సైన్స్... షార్కులు, ఏనుగుల మాదిరిగానే మనుషులు కూడా సహజసిద్ధంగా పెరిగే బహుళ దంతాల సెట్‌ను కలిగి ఉంటారని పరిశోధకులు నమ్ముతున్నారు. డెంటల్ పల్ప్, ఎముకల పునరుత్పాదకతలో కొనసాగుతున్న అభివృద్ధి ఆధారంగా... జన్యుపరమైన కారణాల రీత్యా, ప్రమాదాల్లో, లేదా వార్థక్యంతో కోల్పోయిన దంతాలను తిరిగి మొలిపించుకునే వీలు కలుగుతుందని పరిశోధకులు అంటున్నారు.

# గ్రీన్ టీతో మెదడు చురుకుదనం



గ్రీన్ టీ ఆరోగ్యకరం అనే విషయం మనందరికీ తెలిసిందే! అయితే గ్రీన్ టీలోని సహజసిద్ధ మూలకాలు అల్జీమర్స్ నుంచి మెదడుకు రక్షణ కల్పిస్తాయనే ఒక అధ్యయనం తాజాగా వెలుగులోకొచ్చింది.గ్రీన్ టీలోని నికోటినమైడ్, ఎపిగాలోక్టేకిన్ గాలేట్ అనే రెండు సహజసిద్ధ మూలకాలు మెదడులోని పాత కణాలు కొత్త వాటిలా చురుగ్గా పని చేసేందుకు దోహదపడతాయని క్యాలిఫోర్నియా విశ్వవిద్యాలయ పరిశోధకులు కనిపెట్టారు. ఈ రెండు మూలకాలు, నష్ట నివారణలో తోడ్పడే జిటిపి అనే కీలక శక్తి అణువులను పునరుద్ధరిస్తాయని వారు పేర్కొంటున్నారు. ఈ ప్రయోగాన్ని వయసు పైబడిన ఎలుకల మీద చేపట్టినప్పుడు, అల్జీమర్స్ వ్యాధితో ముడిపడి ఉన్న అమైలాయిడ్ బీటా అనే ప్రొటీన్ మోతాదు తగ్గడాన్ని పరిశోధకులు గుర్తించారు. సాధారణంగా మనుషులకు వయసు పైబడినప్పుడు, మెదడు కణాలు శక్తిని కోల్పోతూ ఉంటాయి. ఆ కణాలను గ్రీన్ టీలోని రెండు సహజసిద్ధ మూలకాలతో చికిత్స చేసినప్పుడు, కేవలం 24 గంటల్లోనే, శక్తిమోతాదులు పెరిగి, మెదడులో 'ఆటొఫజీ' ఊపందుకుంటోంది. ఈ చికిత్స ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను కూడా తగ్గిస్తుంది. గతంలో అల్జీమర్స్ పరిశోధనల్లో, మెదడు కణాలను ఆరోగ్యంగా ఉంచడంలో జిటిపి పాత్రకున్న ప్రాధాన్యాన్ని పరిశోధకులు పెద్దగా పట్టించుకోలేదు. తాజా అధ్యయనంలో వాటిని బలపరుచుకునే మార్గం తెలిసింది కాబట్టి గ్రీన్ టీతో మెదడు కణాలను ఆరోగ్యంగా ఉంచుకోవడం ద్వారా అల్జీమర్స్‌కు అడ్డుకట్ట వేయగలిగే మార్గం సుగమం అయింది.

# డ్రాగన్ ఫ్రూట్ ఉపయోగాలెన్నో



గులాబీ రంగులో ఆకర్షణీయంగా, చూడగానే తినేయాలనిపించేలా ఉంటుంది డ్రాగన్ ఫ్రూట్. ఈ పండులో అనేక పోషకాల ఉన్నాయని నిపుణులు అంటున్నారు. ఆ వివరాల గురించి తెలుసుకుందాం.డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీని వలన జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగుపడుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపుబ్బరం వంటివి తగ్గుతాయి.ఈ పండులో ఐరన్ కూడా ఎక్కువ మొత్తంలో ఉంటుంది. అది ఎర్రరక్తకణాల ఉత్పత్తిని పెంచి రక్తహీనతను దూరం చేస్తుంది.ఇందులోని విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది. అలాగే కొల్లాజన్ ఉత్పత్తిని పెంచి అందాన్ని కాపాడుతుంది.దీనిలోని మెగ్నీషియం, క్యాల్షియంలు ఎముకల దృఢత్వానికి దోహదం చేస్తాయి.డ్రాగన్ ఫ్రూట్‌లోని యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి.ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్, ఆస్కార్బిక్ యాసిడ్‌లు రక్తంలో చక్కెరస్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి.

# ఫ్యాటీ లివర్ సమస్యకు అద్భుతమైన ఛూమంత్రం ఈ మూలికలు తీసుకుంటే ప్రమాదకర వ్యాధి సైతం పరార్



శరీరంలో అదనపు కేలరీలు చేరడం వల్ల, కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.. వైద్య భాషలో దీనిని హెపాటిక్ స్టీటోసిస్ అంటే ఫ్యాటీ లివర్ డిసీజ్ అంటారు. నేటి కాలంలో చెడు జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ఈ వ్యాధి చాలా సాధారణమైనదిగా మారుతోంది. మధుమేహం, స్థూలకాయంతో బాధపడేవారికి ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ చికిత్స వ్యాధి దశపై ఆధారపడి ఉంటుంది.ఫ్యాటీ లివర్.. మూడు దశలను కలిగి ఉంటుంది %-% గ్రేడ్ 1- హెపాటిక్ స్టీటోసిస్, గ్రేడ్ 2- నాన్-ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్, గ్రేడ్ 3- సిర్రోసిస్%ొ% గ్రేడ్ 1 అనేది కాలేయంలో కొవ్వు చేరడం ప్రారంభ దశ. ఇందులో 5-33 శాతం కొవ్వు కాలేయంలో పేరుకుపోతుంది. ఇందులో ఎలాంటి ప్రత్యేక లక్షణాలు కనిపించవు. ఈ దశ చాలా తీవ్రమైనది కానప్పటికీ, మీరు కాలేయంపై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉన్న సంకేతం. ఇంటి నివారణల ద్వారా కూడా దీనిని పూర్తిగా తిప్పికొట్టవచ్చు.అయితే.. ఫ్యాటీ లివర్ సమస్యకు కొన్ని ఆయుర్వేద చిట్కాలతో చెక్ పెట్టవచ్చు.. ముఖ్యంగా జీవనశైలిలో మార్పులతోపాటు.. కొన్ని ఇంటి నివారణ చిట్కాలను పాటిస్తే.. కొవ్వు కాలేయ వ్యాధిని నివారించవచ్చు.. ఆయుర్వేదం ప్రకారం.. మీకు గ్రేడ్ 1 ఫ్యాటీ లివర్ ఉంటే, ఈ మూలికలు దాని పెరుగుదలను ఆపడంలో, పూర్తిగా నయం చేయడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

**వీటితో ఫ్యాటీలివర్ కు చెక్ పెట్టండి..**

**తిప్పతీగ:** తిప్పతీగలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.. వీటి కారణంగా, ఇది కాలేయానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కాలేయ పనితీరును ప్రభావితం చేసే వ్యాధులకు తిప్పతీగ ఆకులు ఇమ్యునోమోడ్యులేటర్‌గా పనిచేస్తాయి.. రోజూ అర టీస్పూన్ తిప్పతీగ పౌడర్‌ని గోరువెచ్చని నీటితో కలిపి తాగడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుంది.


**వెల్లుల్లి:** భారతీయ వంటగదిలో ఉపయోగించే ఈ మసాలా నిజానికి ఆయుర్వేదంలో ఉపయోగించే మూలిక. ఇందులో అల్లిసిన్, సెలీనియం ఉన్నాయి. ఇవి కాలేయాన్ని శుభ్రపరచడానికి ఎంజైమ్‌లను సక్రియం చేయడంలో సహాయపడతాయి. అటువంటి పరిస్థితిలో, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల కొవ్వు కాలేయంలో సహాయకరంగా ఉంటుంది.

**త్రిఫల:** కొవ్వు కాలేయ వ్యాధిలో త్రిఫల వినియోగం చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది. అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్.. కాలేయాన్ని శుభ్రపరిచే.. నిర్విషీకరణ చేసే సామర్థ్యం ఉసిరి, కరక్కాయ, తానికాయల మిశ్రమానికి ఉంది.. అటువంటి పరిస్థితిలో కొవ్వు కాలేయాన్ని నివారించేందుకు మీరు రోజూ అర టీస్పూన్ త్రిఫల పొడిని గోరువెచ్చని నీటితో తీసుకోవచ్చు..

**పసుపు:** పసుపును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాలేయం నుండి కొవ్వును తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. ఇది శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. ఇది వ్యాధుల నుంచి కాలేయాన్ని రక్షిస్తుంది. మీరు గోరువెచ్చని నీటితో ఖాళీ కడుపుతో త్రాగవచ్చు.

**(నోట్:** ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.)

# గాంధీజీ ఆరోగ్యం వెనుక సీక్రెట్ ఇదే ఈ డైట్ ప్లాన్ మీరు ట్రై చేస్తారా



మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకునేవారు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచేవారు మనదేశంలో అడుగడుగునా కనిపిస్తారు. అయితే, గాంధీజీ పాటించిన ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, అనుసరించిన జీవనశైలిని అతి తక్కువమంది మాత్రమే ఫాలో అవుతుంటారు. అనారోగ్యకరమైన ఆహారం, అపసవ్య జీవనశైలితో.. నేటితరం నడి వయసులోనే వార్ధక్యాన్ని సమీపిస్తున్నది. అలాంటివాళ్లంతా.. ఏడుపదుల వయసులోనూ చలాకీగా కనిపించిన గాంధీజీ నుంచి ఎంతో నేర్చుకోవాలి. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అని నమ్మే మహాత్ముడి సిద్ధాంతాలను ఒంట బట్టించుకోవాలి.మహాత్మాగాంధీ పూర్తి శాకాహారి. మితాహారి కూడా! ఆహారం విషయంలో ఆయన కచ్చితంగా ఉండేవారు. తన రోజూవారీ ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఉండేలా చూసుకొనేవారు. దంపుడు బియ్యంతో చేసిన అన్నం మాత్రమే తీసుకొనేవారు. వీటిలో అధికంగా ప్రొటీన్లు, విటమిన్లు ఉంటాయి. శరీరానికి ఎంతో ఉపయోగపడతాయి. పచ్చి కూరగాయలను తినడానికి ఇష్టపడే వారు. అవికూడా సేంద్రియ పద్ధతుల్లో పండించినవే! వండటం వల్ల కూరగాయల్లోని పోషకాలు పోతాయనీ, పచ్చిగా తింటేనే వాటిలోని ప్రొటీన్లు, విటమిన్లు పూర్తిస్థాయిలో మన శరీరానికి అందుతాయని చెప్పేవారాయన. తృణధాన్యాలతో చేసిన రొట్టెలను రోజూ తప్పకుండా తినేవారు. ముఖ్యంగా సాయంత్రాల్లో కూరగాయల సలాడ్ తీసుకొనేవారు. హెర్బల్ టీ తయారీలో బెల్లం మాత్రమే వాడేవారు. చక్కెరను పక్కన పెట్టేవారు. ఆయన శాకాహారి కాబట్టి, శరీరానికి కావాల్సిన మాంసకృత్తులను పొందడానికి డ్రైఫ్రూట్స్‌ను ఆశ్రయించేవారు.

**సవ్యమైన జీవనశైలితోనే..**

గాంధీజీ ప్రతిరోజు సుమారుగా 15 కిలోమీటర్లకు పైగా నడిచేవారు. నడకను మించిన వ్యాయామం లేదనేవారు. ఇక ప్రాణాయామం.. ఆయన దినచర్యలో భాగం. సాయంత్రం వేళల్లోనూ తక్కువస్థాయి వ్యాయామాలు చేసేవారు. ధూమపానం, మద్యపానంలాంటి అనారోగ్యకరమైన అలవాట్లకు ఆయన పూర్తి వ్యతిరేకం. ఈ రెండిటినీ నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారు. శారీరక, మానసిక ఆరోగ్యంపై ఇవి అధిక చెడు ప్రభావాన్ని చూపుతాయని ఎప్పుడూ చెబుతుండేవారు. పర్యావరణ పరిశుభ్రతకూ ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారు గాంధీజీ. పర్యావరణం బాగుంటేనే మనిషి ఆరోగ్యం బాగుంటుందని నమ్మేవారు. వ్యక్తిగత శుభ్రతనూ కచ్చితంగా పాటించేవారు.

**రోజువారీ జీవితం..**

గాంధీజీ తన దినచర్యను గోరువెచ్చని నీటితోనే ప్రారంభించేవారు. ఇలా చేయడం వల్ల రక్త నాళాలు ఉత్తేజితం అవుతాయి. కండరాలు, అవయవాలకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి.అల్లం టీ లేదా హెర్బల్ టీ తాగేవారు.సీజనల్ పండ్లను ఎక్కువగా తీసుకునేవారు.భోజనానికి 20 నిమిషాల ముందు కూరగాయలు,పండ్లతో చేసిన సలాడ్ తీసుకొనేవారు.మధ్యాహ్న భోజనంలో పప్పుతోపాటు తృణధాన్యాలతో చేసిన రొట్టెలను తీసుకొనేవారు. దంపుడు బియ్యంతో చేసిన అన్నం తినేవారు. అలాగే ఆయన భోజనంలో పెరుగు ఉండేలా చూసుకొనేవారు.సాయంత్రం పూట గ్రీన్ టీ లేదా అల్లం టీని తాగేవారు. డ్రై ఫ్రూట్స్‌ను స్నాక్స్‌గా తీసుకొనేవారు.గాంధీజీ రాత్రి భోజనం చాలా తక్కువగా ఉండేది. రాగి జావ, జొన్న అంబలి లాంటివి తాగేవారు.ఇక పడుకోడానికి 30 నిమిషాల ముందు ఆయుర్వేద మూలికలు కలిపిన కప్పు గోరువెచ్చని పాలను తీసుకునేవారు

# అమ్మల కోసమూ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎలా పనిచేస్తుందంటే



అన్నిటా మిన్నగా వినిపిస్తున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు.. కాబోయే అమ్మలు, పుట్టబోయే బిడ్డల కోసం పనిచేయనున్నది. ఐటీలో అగ్రగామి, సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన బెంగళూరు నగరం ఇందుకు వేదిక అవుతున్నది. మాతాశిశు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా బెంగళూరు మహా నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం 'ఏఐ' సాయం తీసుకుంటున్నది.'సేవ్‌మామ్' పేరుతో ఏఐ ఆధారిత పైలట్ ప్రాజెక్టు ఇటీవలే ప్రారంభమైంది. దీని ద్వారా నగరంలోని గర్భిణులు, నవజాత శిశువులు, పాలిచ్చే తల్లుల ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్నది. సురక్షితమైన ప్రసవాలు జరిగేలా చూసుకోవడానికి ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 300 మంది గర్భిణులు పేర్లను నమోదు చేసుకోగా.. వీరిలో 15 మంది హైరిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్నవారిని గుర్తించారు.వీరికి పూసల దండలను పోలిన ఏఐ ఆధారిత స్మార్ట్ గ్యాడ్జెట్లను అందించనున్నారు. ఈ స్మార్ట్ గ్యాడ్జెట్లు స్థానిక ఆశా కార్యకర్తలు మొదలుకొని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ క్లినిక్‌లతో అనుసంధానమై ఉంటాయి. ఇవి ప్రసవం అయ్యేవరకూ గర్భిణుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తాయి. వారు ఎప్పుడు డాక్టర్ దగ్గరికి వెళ్లాలో, ఎలాంటి పరీక్షలు చేయించుకోవాలో చెబుతాయి.పరీక్షల ఫలితాలను కూడా ట్రాక్ చేస్తాయి. ఏదైనా ఇబ్బంది తలెత్తినప్పుడు స్థానిక ఆశా కార్యకర్తలు, వైద్యాధికారులకు సందేశాలు పంపుతాయి. ఇలా.. గర్భిణులతోపాటు వారికి పుట్టిన శిశువుల సంరక్షణ కోసం వెయ్యి రోజులపాటు ఫాలోఅప్ సేవలు అందిస్తాయి. డెలివరీ తర్వాత కూడా.. శిశువులను మానిటర్ చేస్తూ, ఎప్పుడెప్పుడు టీకాలు వేయించాలో కూడా చెబుతాయి. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టుగా మొదలైన ఈ కార్యక్రమం సత్ఫలితాలను అందిస్తే.. మరింత విస్తృతంగా ఉపయోగించే యోచనలో ఉన్నారు అధికారులు.

# లోన్ కట్టకుంటే ఫోన్ లాక్..
# క్రెడిట్‌తో మొబైల్ కొంటే జాగ్రత్త

### కిస్తీ కట్టకపోతే ఫోన్ ఇక వాడలేరు

### ఫోన్ లాకింగ్‌పై రుణదాతలకు అనుమతినిచ్చే యోచనలో ఆర్బీఐ

### రుణదాతలకు అనుమతిచ్చే యోచనలో ఆర్బీఐ



క్రెడిట్‌పై మొబైల్ ఫోన్లు కొన్నాక ఆ రుణాన్ని తీర్చకుండా దాటవేస్తున్నారా? అయితేఆఫోన్లు పనికి రాకుండాపోయే అవకాశాలు న్నాయి జాగ్రత్త. లోన్ ద్వారా మొబైల్స్ కొని, ఆ లోన్ ఎగవేతలకు పాల్పడుతున్నవారికి చెక్ పెట్టేందుకు ఆర్బీఐ ఓ ఆలోచన చేస్తున్నది మరి .క్రెడిట్‌పైమొబైల్ ఫోన్లుకొన్నాక ఆరుణాన్ని తీర్చకుండా దాటవే స్తున్నారా?అయితే ఆ ఫోన్లు పనికిరాకుండాపోయే అవకాశాలున్నాయి జాగ్రత్త.లోన్‌ద్వారామొబైల్స్‌కొని,ఆలోన్‌ఎగవేతలకుపాల్ప డుతున్న వారికి చెక్ పెట్టేందుకు ఆర్బీఐ ఓ ఆలోచన చేస్తున్నది మరి. ఇందులో భాగంగానే మొబైల్ ఫోన్ కొనడానికి తీసుకున్న రుణం చెల్లించకపోతే ఆ రుణం ఇచ్చిన సంస్థలకు సదరు ఫోన్లను లాక్ చేసే అధికారం ఇవ్వాలనిచూస్తున్నది.లోన కిస్తీలు కట్టకపోతే ఏ ఫోన్ కోసమైతే అప్పు ఇచ్చారోదాన్నివినియోగించకుండాచేసేస్తారన్నమాట.మొండి బకాయిలకు అడ్డుకట్ట వేసేందుకే ఈ ప్లాన్ అని బ్యాంకింగ్ వర్గాలు చెప్తున్నాయి.ఫోన్‌లాక్‌ఇలా..లోన్ ద్వారా మొబైల్ ఫోన్ కొంటున్నప్పుడే ఆ రుణంఇచ్చేసంస్థలుసదరు ఫోన్లలో ఓ యాప్‌ను ఇన్‌స్టాల్ చేస్తాయి. మీరు రుణ వాయిదాలు సక్రమంగా చెల్లిస్తే ఏ సమస్యా లేదు. కానీ ఈఎంఐలను చెల్లించకపోతే మాత్రం ఆ యాప్ ద్వారా మీ రుణదాతలు ఫోన్‌ను లాక్ చేసేస్తారు. దీంతో దాన్ని ఇక మీరు వాడుకోలేరు. ఈ మేరకు ఫోన్-లాకింగ్ మెకానిజంపైమార్గదర్శ కాలురానున్నాయి. రుణదాతలతో సంప్రదించి ఆర్బీఐఓతుది నిర్ణయానికి వస్తుందని సమాచారం. నిజానికి గత ఏడాదే ఈ ఆలోచన వచ్చిందని, దీంతో త్వరలోనే ఇది అమల్లోకి రావచ్చని కూడా అంటున్నారు. ఇదే జరిగితే చోళమండలం ఫైనాన్స్ వంటిసంస్థలకు ప్రయోజనం చేకూరవచ్చన్న అంచనాలు ఇండస్ట్రీ నుంచి వినిపిస్తున్నాయి. కన్స్యూమర్ డ్యూరబుల్ లోన్లలో 85 శాతం వాటా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలదే. అలాగే లోన్ రికవరీలతోపాటు క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్నవారికీ రుణలభ్యత పెరగవచ్చన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి.పెద్ద ఎత్తున మొబైల్ కొనుగోళు ప్రస్తుతం దేశ జనాభా 140 కోట్లపైనే. ఇందులో 116 కోట్ల మంది మొబైల్ ఫోన్లు వాడుతున్నట్టు టెలికం రెగ్యులేటర్ ట్రాయ్ చెప్తున్నది. ఇక మొబైల్ ఫోన్లు సహా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ అమ్మకాల్లో మూడింటా ఒకవంతు రుణాలపైనే జరుగుతున్నాయని నిరుడు హోమ్ క్రెడిట్ ఫైనాన్స్ చేసిన అధ్యయనం ద్వారా తేలింది. నిత్యం అప్‌డేట్స్, అధునాతన ఫీచర్లతో రకరకాల ఫోన్లు మార్కెట్‌లో సందడి చేస్తుండటంతో క్రెడిట్ ఆధారంగా మొబైల్ ఫోన్ల విక్రయాలైతే ఏటేటా భారీఎత్తునపెరుగుతున్నాయని సర్వేలు సైతం వెల్లడిస్తున్నాయి.అయితే డిఫాల్టర్లూ పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. ఇక లక్ష రూపాయల దిగువన ఉన్న రుణాలకైతే ఎగవేత రిస్క్ ఎక్కువగా ఉంటున్నది. దీంతోనే ఆర్బీఐ పైవిధంగా అడుగులు వేస్తున్నది. ఇదిలావుంటే లాక్ చేసిన ఫోన్లలో ఉన్న వినియోగదారుల విలువైన సమాచారం చోరీ లేదా దుర్వినియోగం కాకుండా తీసుకునే చర్యలపైనా ఆర్బీఐ దృష్టిపెట్టినట్టు తెలుస్తున్నది

# ఇన్ఫీ 18 వేల కోట్ల బైబ్యాక్




దేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ మరోసారి భారీ స్థాయి బైబ్యాక్‌ను ప్రకటించింది. రూ.18 వేల కోట్ల విలువైన షేర్ల తిరిగి కొనుగోలు ప్రక్రియకు కంపెనీ బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. నదేశీయ ఐటీ దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ మరోసారి భారీ స్థాయి బైబ్యాక్‌ను ప్రకటించింది. రూ.18 వేల కోట్ల విలువైన షేర్ల తిరిగి కొనుగోలు ప్రక్రియకు కంపెనీ బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కంపెనీ చరిత్రలో ఒకేసారి ఇంతటి స్థాయిలో బైబ్యాక్ ప్రకటించడం ఇదే తొలిసారి. రూ.5 ముఖ విలువ కలిగిన 2.41 శాతానికి సమానమైన 10 కోట్ల ఈక్విటీ షేర్లను తిరిగి హస్తగతం చేసుకోనున్నది. ఒక్కో షేరుకు రూ.1,800 చెల్లించనున్నది. గురువారం స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి నమోదైన షేరు ధర కంటే 19 శాతం ఎక్కువకు కొనుగోలు చేయనున్నది. ఈ బైబ్యాక్ ప్రతిపాదనపై కంపెనీ బోర్డు సమావేశమై అనుమతినిచ్చింది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం చివరినాటికి కంపెనీ వద్ద 884 మిలియన్ డాలర్ల(రూ.7,805 కోట్లు) నగదు నిల్వలు ఉన్నాయి. ఈ మొత్తాన్ని బైబ్యాక్ కోసం వినియోగించబోతున్నది. స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేరు ధర 1.51 శాతం నష్టపోయి రూ.1,509.50 వద్ద నిలిచింది. 2017లో సంస్థ తొలిసారిగా బైబ్యాక్‌ను ప్రకటించింది. మళ్లీ ఎనిమిదేండ్ల తర్వాత షేర్లను తిరిగి కొనుగోలు చేయబోతున్నది. అప్పట్లో 4.92 శాతానికి సమానమైన 11.3 కోట్ల షేర్లను తిరిగి కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఒక్కో షేరుకు రూ.1,150 చెల్లించి మొత్తంగా రూ.13 వేల కోట్ల నిధులను వెచ్చించింది.

# సైబర్ మోసాలకు చెక్ పెట్టాలా

### మీ ఆధార్ కార్డుకు లాక్ వేసుకోండిలా

### పెరుగుతున్న డిజిటల్ రోబరీలు-
### సింపుల్‌గా మీ ఆధార్‌ను లాక్ చేసుకొని,
### మీ డబ్బును కాపాడుకోండి ఇలా!




నేటి డిజిటల్ యుగంలో, ఆధార్ కార్డు కేవలం ఒక గుర్తింపు కార్డు కాదు. అది మీ సురక్షితమైన ఆర్థిక లావాదేవీలకు ఒక తాళం చెవి లాంటిది. కొత్త సిమ్ కార్డు తీసుకోవడం, బ్యాంక్ ఖాతా తెరవడం నుంచి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందడం వరకు ప్రతీ దానికి ఆధార్ తప్పనిసరి అయిపోయింది. అందుకే మీ ఆధార్‌ను సైబర్ నేరగాళ్లు లక్ష్యం చేసుకుంటున్నారు. మరీ ముఖ్యంగా వారు ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్‌ను కూడా యాక్సెస్ చేయగలుగుతున్నారు. వ్యక్తుల బ్యాంక్ అకౌంట్ల నుంచి చాలా సులభంగా డబ్బులు దోచేసుకుంటున్నారు. దీనిని నివారించాలంటే ఒకటే మార్గం అదే మీ ఆధార్‌కు లాక్ వేసుకోవడం. ఇది ఇప్పుడు కేవలం ఒక ఆప్షన్ కాదు, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా చేయాల్సిన పని.

#### ఆధార్ లాక్‌తో ఫుల్ సెక్యూరిటీ

ఆధార్ బయోమెట్రిక్స్‌ను లాక్ చేయడం వల్ల సైబర్ నేరగాళ్లు మీ ఫింగర్ ప్రింట్స్, ఐరిస్‌ను యాక్సెస్ చేయలేరు. ఒక వేళ వాళ్లు మీ ఫింగర్ ప్రింట్స్‌ను క్లోన్ చేసినప్పటికీ, వాళ్లు మీ బ్యాంక్ ఖాతాను యాక్సెస్ చేయలేరు. ఎందుకంటే ఖ×ణాూ× సర్వర్‌లో మీ బయోమెట్రిక్స్ లాక్ అయ్యి ఉంటాయి. కనుక మీ వివరాలు, మీ బ్యాంకు ఖాతాలోని డబ్బు సురక్షితంగా ఉంటుంది.

#### ఆధార్ లాక్ చేయడం వల్ల కలిగే లాభాలు

ఆధార్ లాక్ చేయడం వల్ల, మీకు తెలియకుండా ఇతరులు చట్టవిరుద్ధంగా కేవైసీ చేయలేరు. మీకు తెలియకుండా మీ వివరాలతో ఎవరూ ఫేక్ సిమ్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు. సైబర్ నేరగాళ్లు మీ ఆధార్ కార్డు వివరాలు లేకుండా ఎలాంటి పేమెంట్స్ కూడా చేయలేరు. అన్నింటి కంటే ముఖ్యంగా మీ డేటా ప్రైవసీకి ఎలాంటి భంగం కలగదు. కనుక ఇతరులు మీ వ్యక్తిగత వివరాలను చోరీ చేయలేరు, ఒకవేళ చేసినా వాటిని దుర్వినియోగం చేయలేరు.

#### ఆధార్‌ను ఎలా లాక్ చేయాలి?

మీ ఆధార్ కార్డును చాలా సులువుగా మీ స్మార్ట్‌ఫోన్ ఉపయోగించి లాక్ చేసుకోవచ్చు. అది ఎలాగో ఇప్పుడు చూద్దాం.

ముందుగా మీరు UIDAI https://uidai.gov.in/ ఓపెన్ చేయాలి.

పోర్టల్‌లో Aadhaar Services విభాగంలోకి వెళ్లాలి.

తరువాత My Aadhaar ట్యాబ్‌పై క్లిక్ చేయాలి.

కిందకు స్క్రోల్ చేసి Lock/ Unlock Biometrics ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.

మీ 12 అంకెల ఆధార్ నంబర్‌ను, తరువాత క్యాప్చాను ఎంటర్ చేయాలి.

Send OTPపై క్లిక్ చేసి, మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వచ్చిన దాన్ని ఎంటర్ చేయాలి. దీనితో మీ వెరిఫికేషన్ పూర్తి అయిపోతుంది.

తరువాత Enable Biometric Locking» పక్కనున్న చెక్ బాక్స్‌పై టిక్ చేసి, సబ్మిట్ చేయాలి. అంతే సింపుల్!ఇలా చేస్తే మీ ఆధార్ బయోమెట్రిక్స్ లాక్ అయిపోతాయి. మీరు సేఫ్‌గా ఉంటారు.ఒక వేళ ఎప్పుడైనా మీ బయోమెట్రిక్స్‌ను అన్‌లాక్ చేయాలంటే, మీరు ఇదే ప్రాసెస్‌ను ఫాలో అయ్యి కొన్ని నిమిషాల పాటు దాన్ని అన్‌లాక్ చేసుకోవచ్చు.

#### ఆధార్-పాన్ లింక్ తప్పనిసరి. కానీ!

సాంకేతికత ఎంత సౌకర్యవంతంగా ఉంటుందో, అంతే ప్రమాదకరమైంది కూడా! నేడు పాన్ కార్డుతో, ఆధార్‌ను లింక్ చేయడం తప్పనిసరి. అయితే దీని వల్ల మోసాల ప్రమాదం కూడా పెరిగే అవకాశం ఉంది. అందుకే వినియోగదారులు తమ ఆధార్ ఎప్పకప్పుడు తమ ఆధార్ అథంటికేషన్ హిస్టరీని చెక్ చేసుకుంటూ ఉండాలని బ్యాంక్ అధికారులు చెబుతున్నారు.

#### సైబర్ క్రిమినల్స్ టార్గెట్ చేసేది వారినే!

"ఎవరైతే డిజిటల్ సెక్యూరిటీ విషయంలో నిర్లక్ష్యంగా ఉంటారో, వారినే సైబర్ క్రిమినల్స్ లక్ష్యంగా చేసుకుంటారు. అందుకే మీరు కష్టపడి సంపాదించిన సొమ్ము సురక్షితంగా ఉండాలంటే, మీరు కచ్చితంగా ఆధార్ బయోమెట్రిక్స్‌ను లాక్ చేసుకోవాలి. ఇతరులకు కూడా ఈ విషయం పట్ల అవగాహన కల్పించాలి" అని పోలీసులు సూచిస్తున్నారు. ఈ డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీ కల్పించడం అనేది కేవలం బ్యాంకులు, ప్రభుత్వాల బాధ్యత మాత్రమే కాదు. ప్రతి ఒక్కరూ దానిపై అవగాహన కలిగి ఉండాలి. లేకుంటే నష్టపోవడం ఖాయం. అందుకే గుర్తుంచుకోండి మీరు జాగ్రత్తగా ఉంటే, మీ డబ్బు కూడా సురక్షితంగా ఉంటుందని వారు స్పష్టం చేస్తున్నారు.

# వాహన రంగానికి జోష్..



సియామ్ వర్గాలు వెల్లడి కేంద్ర ప్రభు త్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం ఆటోమొబైల్ రంగం టాప్‌గేర్‌లో దూసుకుపోవడానికి దోహదం చేయనున్నదని ఆటోమొబైల్ తయారీదారుల సంఘం సియామ్ వెల్లడించారు.న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ రేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయం ఆటోమొబైల్ రంగం టాప్‌గేర్‌లో దూసుకుపోవడానికి దోహదం చేయనున్నదని ఆటోమొబైల్ తయారీదారుల సంఘం సియామ్ వెల్లడించారు. వాహన ధరలు భారీగా తగ్గనుండటంతో అమ్మకాలు టాప్‌గేర్‌లో దూసుకుపోయే అవకాశాలున్నాయని తెలిపింది. ప్రస్తుత పండుగ సీజన్ అమ్మకాలు రెండంకెల వృద్ధి సాధించనున్నదని ఆశిస్తున్నట్టు సియామ్ ప్రెసిడెంట్ శైలేష్ చంద్ర తెలిపారు.ఎస్టీ వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను ఆటోమొబైల్ సంస్థలు ఇప్పటికే తమ వాహన ధరలను తగ్గిస్తున్నట్టు ప్రకటించాయి కూడా. అలాగే ఎగుమతులు కూడా 14 శాతం ఎగబాకి 7.7 లక్షల యూనిట్లు ఇతర దేశాలకు ఎగుమతి అయ్యాయి. కార్లతోపాటు ద్విచక్ర వాహన అమ్మకాలు తిరిగి పుంజుకునేదశకు చేరుకున్నాయని, ప్రస్తుతం సింగిల్ డిజిట్‌లో వృద్ధి నమోదుకాగా, వచ్చే నెల నుంచి రెండంకెల స్థాయిలో ఉంటుందని ఆయన అంచనావేస్తున్నారు

# హైదరాబాద్‌లో హార్ట్‌ఫోర్డ్ టెక్నాలజీ




సెంటర్ అమెరికాకు చెందిన బీమా కంపెనీ ది హార్ట్‌ఫోర్డ్..హైదరాబాద్‌లో నూతన టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించినట్టు ప్రకటించింది. అమెరికాకు చెందిన బీమా కంపెనీ ది హార్ట్‌ఫోర్డ్..హైదరాబాద్‌లో నూతన టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించినట్టు ప్రకటించింది. వ్యూహాత్మక వ్యాపార విస్తరణలో భాగంగా మరో మైలురాయికి చేరుకున్నట్టు, టెక్నాలజీ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఇక్కడ సెంటర్‌ను నెలకొల్పినట్టు కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ అధికారి శేఖర్ పన్నాల తెలిపారు.కృత్రిమ మేధస్సు(ఏఐ), డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ డెవలప్‌మెంట్‌పై మరింత దృష్టిసారించడానికి ఈ సెంటర్ దోహదం చేయనున్నదన్నారు

# ఎన్‌పీసీఐ కీలక నిర్ణయం..!
# యూపీఐ పేమెంట్స్ లిమిట్ భారీగా పెంపు..!




భారత జాతీయ చెల్లింపుల సంస్థ డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని మరింత ప్రోత్సహించే లక్ష్యంతో యూపీఐ వ్యవస్థలో కీలక మార్పులు చేసింది. నుంచి అమల్లోకి రానున్న ఈ కొత్త నిబంధనల ప్రకారం.. నిర్దిష్ట కేటగిరీలలో ధ్రువీకరించిన వ్యాపారులకు వినియోగదారులు రోజుకు గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు చెల్లించేందుకు అనుమతి ఇచ్చింది. భారత జాతీయ చెల్లింపుల సంస్థ డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని మరింత ప్రోత్సహించే లక్ష్యంతో యూపీఐ వ్యవస్థలో కీలక మార్పులు చేసింది. సెప్టెంబర్ 15 నుంచి అమల్లోకి రానున్న ఈ కొత్త నిబంధనల ప్రకారం.. నిర్దిష్ట కేటగిరీలలో ధ్రువీకరించిన వ్యాపారులకు వినియోగదారులు రోజుకు గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు చెల్లించేందుకు అనుమతి ఇచ్చింది. ఇప్పటి వరకు పెద్ద మొత్తంలో చెల్లింపుల కోసం చెక్కులు లేదా బ్యాంక్ బదిలీలపై ఆధారపడాల్సి వచ్చేది. కానీ, తాజా మార్పులతో యూపీఐ ద్వారానే అధిక విలువ కలిగిన లావాదేవీలు జరిపేందుకు మార్గం ఏర్పడింది. ప్రధాన ఉద్దేశం వినియోగదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడం, డిజిటల్ లావాదేవీలను మరింత వేగవంతం చేయడమే ఉద్దేశం. అయితే, వ్యక్తుల మధ్య (పర్సన్ టు పర్సన్) నగదు బదిలీల పరిమితి మాత్రం యథాతథంగా ఉంది. రోజుకు రూ.1 లక్షలు చెల్లించవచ్చు.ఇన్సూరెన్స్ : ఒక్కో లావాదేవీకి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు. రోజుకి గరిష్ఠంగా రూ.10 లక్షల వరకు అనుమతి ఉంటుంది.రుణాలు-ఈఎంఐ : ఒక్క లావాదేవీకి రూ.5 లక్షలు, రోజుకి రూ.10 లక్షల వరకు చెల్లింపులు చేసే అవకాశం ఉంటుంది.ప్రయాణ రంగం : పరిమితి రూ.లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంపు. రోజుకి గరిష్ఠంగా రూ.10 లక్షలు.క్రెడిట్ కార్డ్ బిల్లులు : ఒక్క లావాదేవీకి రూ.5 లక్షలు, రోజుకి రూ.6 లక్షల వరకు చెల్లింపులకు అవకాశం.నగల కొనుగోళ్లు : లావాదేవీ పరిమితి రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షలకు పెంపు. రోజుకి రూ.6 లక్షల వరకు అనుమతి.ప్రభుత్వ సేవలు : పోర్టల్‌లో పన్నులు, డిపాజిట్ల చెల్లింపుల పరిమితి రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు పెరిగింది.బ్యాంకింగ్ సేవలు : డిజిటల్ టర్మ్ డిపాజిట్లకు పరిమితి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు.ఈ మార్పులు, వ్యాపార లావాదేవీలు మాత్రమే కాకుండా ప్రయాణాలు, బీమా, రుణ చెల్లింపులు, ఇతర ఆర్థిక కార్యకలాపాల్లో యూపీఐ మరింత ప్రభావవంతంగా మారే అవకాశం ఉందని ఎన్‌సీపీఐ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఎన్‌సీపీఐ ఆశించిన విధంగా.. ఇది దేశంలోని డిజిటల్ చెల్లింపుల విస్తరణకు నూతన దిశను చూపనుంది.

# ఆగని రూపాయి పతనం.. ఆల్‌టైమ్ కనిష్టానికి..!



రూపాయి పతనం ఆగడం లేదు. డాలర్‌తో పోలిస్తే రూపాయి ఆల్‌టైమ్ కనిష్ఠస్థాయి 88.44కి పడిపో యింది. ఆసియాలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారత్‌పై అమెరికా సుంకాల ఒత్తిడికా రణంగానే రూపాయివి లువప డిపోతుందని మార్కెట్‌నిపుణులు పేర్కొంటు న్నారు. రూపాయి పతనం ఆగడం లేదు. గురువారం డాలర్‌తో పోలిస్తే రూపాయి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 88.44కి పడిపోయింది. ఆసియాలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారత్‌పై అమెరికా సుంకాల ఒత్తిడి కారణంగానే రూపాయి విలువ పడిపోతుందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. ఆగస్టు నుంచి భారత్‌పై అమెరికా సుంకాలు విధించడంతో భారత్‌పై పెట్టుబడిదారుల నమ్మకాన్ని ప్రభావితం చేస్తున్నాయని రూపాయి పతనం చూపుతోందని.. ఆసియా దేశాలలో రూపాయి బలహీన స్థితిలో ఉండడానికి ఇదే కారణమని చెబుతున్నారు. ఈ సంవత్సరం ఇప్పటివరకు విదేశీ పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ల నుంచి నికరంగా 11.7 బిలియన్ డాలర్లను ఉపసంహరించుకున్నారు.గత శుక్రవారం రూపాయి 88.36 కనిష్ట స్థాయికి పడిపోయింది. యూఎస్ భారీ సుంకాలు భారతదేశ వృద్ధి, వాణిజ్యాన్ని దెబ్బతీశాయి. ఈ ప్రభావాన్ని తగ్గించడానికి భారత ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చింది. ఈ క్రమంలోనే భారత్, యూఎస్ మధ్య వాణిజ్య అడ్డంకులు తొలగించేందుకు నిరంతరం చర్చలను పరిశీలిస్తున్నాయి. రూపాయి పతనం వేగాన్ని తగ్గించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోక్యం చేసుకుంటోంది. సెంట్రల్ బ్యాంక్ మార్కెట్లో చురుగ్గానే వ్యవహరిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అస్థిరతను తగ్గించడానికి, ప్రధాన హెచ్చుతగ్గులను నివారించేందుకు ఆర్‌బీఐ డాలర్లను విక్రయిస్తోందని భావిస్తున్నారు. ఈ జోక్యం ఏదైనా నిర్దిష్ట స్థాయిని నిర్వహించడం కాదని.. క్షీణతను స్థిరంగా ఉంచడం ద్వారా కంపెనీలు, పెట్టుబడిదారుల ఆందోళనను తగ్గించడమని బ్యాంకర్లు పేర్కొంటున్నారు




# సమ్మర్ 2026పై మెగా ముద్ర

సంక్రాంతి 2026 సీజన్‌లో మెగాస్టార్ చిరంజీవి బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకున్నారు. పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా విడుదలైన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం ఏకంగా రూ.375 కోట్లకు పైగా వసూళ్లు సాధించి టాలీవుడ్ ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. సంక్రాంతి సీజన్ ముగియడంతో ఇప్పుడు సినీ ప్రేక్షకుల దృష్టంతా సమ్మర్ సీజన్‌పై పడింది. ఈ నేపథ్యంలో పెద్ద సినిమాలన్నీ వరుసగా వేసవి విడుదలలకు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం పరిస్థితులు గమనిస్తే సమ్మర్ 2026పై మెగా ఫ్యామిలీ డామినేషన్ స్పష్టంగా కనిపిస్తోంది. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఐదు సినిమాలు మెగా కుటుంబం నుంచి విడుదలకు రెడీ అవ్వడం విశేషం. అందులో మెగాస్టార్ చిరంజీవి, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ వంటి టాప్ హీరోల సినిమాలు కూడా ఉండటంతో అంచనాలు మరింత పెరిగాయి. ఈ సమ్మర్ సీజన్‌కు శ్రీకారం చుట్టేది పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అనే చెప్పాలి. పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం మార్చి 26న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఆ తరువాత మెగా డాటర్ నిహారిక నిర్మాతగా ఉన్న 'రాకాస' చిత్రం ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది. సంగీత్ శోభన్ హీరోగా నటిస్తున్న ఈ మూవీ ఫాంటసీహారర్ కామెడీ జానర్‌లో రాబోతోంది. తర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సమయం మొదలవుతుంది. ఆయన హీరోగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా మంచి హైప్ ఉంది. భారీ బడ్జెట్, భారీ అంచనాలతో ఈ చిత్రం సమ్మర్ హైలైట్‌గా నిలుస్తుందనే టాక్ వినిపిస్తోంది. ఇక మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మరో ప్రతిష్టాత్మక చిత్రం 'విశ్వంభర'. దర్శకుడు వశిష్ట రూపొందిస్తున్న ఈ పాన్ ఇండియా ఫాంటసీ డ్రామా భారీ గ్రాఫిక్స్‌తో జూలైలో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. విజువల్ వండర్‌గా నిలిచే అవకాశమున్న ఈ సినిమా కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అదే సమయంలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న 'కొరియన్ కనకరాజు' కూడా సమ్మర్ బరిలోకి దిగుతోంది. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌లో రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తోంది. వినోదాత్మక అంశాలతో ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకునే అవకాశం ఉందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.ఇలా ఒకే సమ్మర్ సీజన్‌లో మెగా ఫ్యామిలీ నుంచి వరుసగా ఐదు సినిమాలు విడుదల కావడం టాలీవుడ్‌లో అరుదైన విషయంగా మారింది. బాక్సాఫీస్ వద్ద ఈ మెగా సినిమాలు ఎలాంటి ఫలితాలు సాధిస్తాయో, ప్రేక్షకులు ఏ చిత్రానికి ఎక్కువ ఆదరణ చూపిస్తారో అనేది ఆసక్తికరంగా మారింది. ఈ వేసవి నిజంగా "మెగా సమ్మర్"గా నిలిచే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ప్రతినాయిక ఛాయలున్న పాత్రలో?

అల్లు అర్జున్ – రష్మికలది వెండితెరపై హిట్ జోడీ. ఈ ఇద్దరూ విజయవంతమైన 'పుష్ప' సిరీస్ సినిమాలతో అందర్నీ మెప్పించారు. వీళ్లిద్దరూ ఇప్పుడు మరోసారి కలిసి తెర పంచుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ బహుభాషా చిత్రం సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. సన్‌పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాలో రష్మిక ఓ కీలక పాత్ర పోషించనున్నట్లు కొన్నాళ్లుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడా పాత్ర చిత్రీకరణ కోసం ఆమె సెట్స్‌లోకి అడుగు పెట్టిందని బాలీవుడ్ వర్గాల సమాచారం. ఇందులో రష్మికది ప్రతినాయిక ఛాయలున్న పాత్రగా ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుతం ముంబయిలో జరుగుతున్న కొత్త షెడ్యూల్‌లో ఆమెతో పాటు ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. ఇది సైన్స్ ఫిక్షన్ అంశాలతో నిండిన ఆసక్తికర కథతో రూపొందుతున్న సినిమా. అల్లు అర్జున్ ఇందులో రెండు భిన్నమైన పాత్రల్లో కనువిందు చేయనున్నట్లు తెలిసింది. దీపికా పదుకొణె కథానాయిక. మృణాల్ ఠాకూర్, జాన్వీకపూర్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నట్లు ప్రచారం వినిపిస్తున్నా.. ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు.



# చరణ్ కోసం వెనక్కి తగ్గిన 'లెనిన్'

అక్కినేని అఖిల్ తన కెరీర్‌లో ఎలాగైనా భారీ హిట్ కొట్టాలనే పట్టుదలతో 'లెనిన్' చిత్రంపై గంపెడు ఆశలు పెట్టుకున్నాడు. మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వంలో రాయలసీమ నేపథ్యంలో సాగే ఈ మాస్ యాక్షన్ డ్రామా కోసం అఖిల్ తన లుక్ నుంచి డైలాగ్ డెలివరీ వరకు చాలా మార్పులు చేసుకున్నాడు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన రావడంతో మే 1, 2026న విడుదల చేస్తామని చిత్రబృందం ప్రకటించింది. అయితే ఏప్రిల్ 30న రామ్ చరణ్ పాన్-ఇండియా చిత్రం 'పెద్ది'(జూవటటతి)వస్తున్నట్లు అధికారికంగా ప్రకటించడంతో 'లెనిన్' విడుదల తేదీ డైలమాలో పడింది. చరణ్ వంటి స్టార్ హీరో సినిమాకు కేవలం ఒక్కరోజు గ్యాప్‌లో రావడం బాక్సాఫీస్ వద్ద వసూళ్లపై, థియేటర్ల దొరకడంపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిర్మాతలు ఆలోచిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 'లెనిన్' మేకర్స్ తమ సినిమాను వాయిదా వేసే దిశగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. 'పెద్ది' చిత్రానికి ఉన్న భారీ హైప్ దృష్ట్యా, అఖిల్ సినిమాకు సోలో రిలీజ్ దొరికితేనే అది బాక్సాఫీస్ వద్ద నిలబడగలదని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ భావిస్తున్నాయట. అందుకే వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు టాక్. రామ్ చరణ్, అఖిల్ మధ్య మంచి స్నేహబంధం ఉంది. ఇప్పటికే ఈ క్లాష్‌పై ఇరు వర్గాల మధ్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న 'లెనిన్'ను మే మూడవ వారానికి లేదా జూన్ ఆరంభానికి వాయిదా వేసే అవకాశం ఉందని తెలుస్తోంది.



# తారక్‌లా ఇండస్ట్రీలో ఎవరూ ఉండరు.. జూనియర్ ఎన్టీఆర్‌పై ప్రశంసలు




ప్రముఖ బాలీవుడ్ నటి పూజా బేడీ చాలా తక్కువ సినిమాలే చేసింది. వాటిలో చిట్టెమ్మ మొగుడు (1993), శక్తి (2011) అని రెండు తెలుగు సినిమాలు కూడా ఉన్నాయి. అయితే చాలాకాలం తర్వాత మళ్లీ తెలుగు తెరపై సందడి చేసింది. చంద్రహాస్ హీరోగా నటించిన బరాబర్ ప్రేమిస్తా మూవీలో పూజా బేడీ కీలక పాత్రలో నటించింది. ఇటీవల ఈ సినిమా ఈవెంట్‌లో ఎన్టీఆర్‌పై ప్రశంసలు కురిపించింది పూజా బేడీ.

**నెగెటివ్ పాత్ర**

ఆమె మాట్లాడుతూ.. శక్తి సినిమా నేను సోనూసూద్‌కు భార్యగా నటించాను. నాది ప్రతికూల ఛాయలున్న పాత్ర. ఓ సీన్‌లో హీరో నాతో ఫైట్ చేయాల్సి ఉంటుంది. అందుకు జూనియర్ ఎన్టీఆర్ ఒప్పుకోలేదు. ఆడవారితో ఫైట్ చేయలేనని నిరాకరించారు. అప్పుడు ఆయనపై గౌరవం మరింత పెరిగింది. ఇప్పుడున్న సినీప్రపంచంలో ఇలాంటి విలువలు పాటించేవాళ్లు చాలా అరుదు అని తెలిపింది.

**తారక్ సినిమా**

జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే ఆయన చివరగా వార్ 2లో కనిపించాడు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ పాన్ ఇండియా మూవీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. ప్రస్తుతం తారక్.. ప్రశాంత్ నీల్‌తో డ్రాగన్ మూవీ చేస్తున్నాడు. అలాగే దేవర 2 సినిమా కూడా లైన్‌లో ఉంది.



# అదే నా అసలైన విజయం

బాలీవుడ్ యంగ్ బ్యూటీ శనయా కపూర్ కెరీర్ ప్రయాణంపై చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశమయ్యాయి. తన తొలి చిత్రం 'ఆంఖోన్ కీ గుస్తాఖియాన్' ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద సందడి చేయనప్పటికీ, ఆమె మాత్రం ఆ అనుభవాన్ని ఒక మధుర జ్ఞాపకంగా భావిస్తోంది.రివ్యూలు, ఫలితాలతో సంబంధం లేకుండా, తనను తాను మొదటిసారి వెండితెరపై చూసుకోవడం ఒక నటిగా తన జీవితంలోనే అది అతిపెద్ద విజయం అని.. ఆ క్షణాన్ని తాను పూర్తిగా ఆస్వాదించానని ఆమె స్పష్టం చేసింది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శనయా.. "థియేటర్ నిండా ప్రేక్షకులు ఉండాలని, అందరి ప్రేమను పొందాలని ఏ నటికైనా ఉంటుంది. కానీ నా మొదటి సినిమా విషయంలో అది పూర్తిగా జరగకపోయినా నేను కృంగిపోలేదు. వెండితెరపై నన్ను నేను మొదటిసారి చూసుకోవడమే నా అసలైన విజయంగా భావించాను. ఎందుకంటే ఆ సినిమా రిలీజ్ కోసం నేను చాలా కాలం వెయిట్ చేశాను. ఆ సమయంలో వచ్చిన ప్రేక్షకుల ఆదరణే నాకు గొప్ప ప్రేరణనిచ్చింది" అని తెలిపింది. సినిమా ఫలితం తనను మానసికంగా దెబ్బతీయలేదని, తన దృష్టంతా ఎప్పుడూ ముందడుగు వేయడం పైనే ఉంటుందని ఆమె ధీమా వ్యక్తం చేసింది. ఒక సినిమా ఫలితం తన స్క్రిప్ట్ ఎంపికలను మార్చలేదని.. కేవలం గుడ్డిగా వెళ్లకుండా, తన మనసుకు నచ్చిన కథలనే ఎంచుకుంటానని ఆమె పేర్కొంది. నా తదుపరి చిత్రం 'తూ యా మైన్' పనుల్లో బిజీగా ఉన్నాను. పనిలో నిమగ్నమవ్వడమే అన్ని సమస్యలకు పరిష్కారం" అని శనయా చెప్పుకొచ్చింది. భవిష్యత్తులో తాను చేయబోయే సినిమాల గురించి చెబుతూ.. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కానని ఆమె పేర్కొంది. "నేను రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాను. కొత్త జోనర్లను అన్వేషించాలనుకుంటున్నాను.

# గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమైన 'రాకాస'

'కమిటీ కుర్రోళ్లు' సక్సెస్‌తో జాతీయ స్థాయిలో గుర్తింపును సంపాదించుకుని సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా అందరి దృష్టిని ఆకర్షించిన నిహారిక కొణిదెల..ఇప్పుడు మరో మూవీతో రాబోతున్నది. జీ స్టూడియోస్ సమర్పణలో తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఉమేష్ కుమార్ బన్సాల్‌తో నిర్మిస్తోన్న లేటెస్ట్ మూవీ 'రాకాస'. మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాలతో నటుడిగా మెప్పించిన సంగీత్ శోభన్ తొలిసారి సోలో హీరోగా ఇందులో నటిస్తున్నారు. మానస శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా రిలీజైన ఈ సినిమా గ్లింప్స్, టైటిల్ మోషన్ పోస్టర్‌కు ఆడియెన్స్ నుంచి అమేజింగ్ రెస్పాన్స్ వచ్చింది. దీంతో సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. ఇప్పుడు ఇదే జోష్‌తో తాజాగా ఈ చిత్రం రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు మేకర్స్. 'రాకాస' చిత్రం వరల్డ్ వైడ్‌గా ఏప్రిల్ 3న గ్రాండ్ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. దీనికి సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేయగా.. ఇందులో సంగీత్ చేతిలో కాగడా పట్టుకుని చీకటిలో దేన్నో వెతుకుతున్నాడు. ఇది మరింత క్యూరియాసిటీని పెంచుతోంది.



The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.in epaper.vaarthasandhya.in. Cell : 73961 22101 , 99517 51662.